నవతెలంగాణ

వరంగల్

1

శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

ఆర్యవైశ్య మహిళల కోలాటం



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలో గణపతి నవరాత్రుల పూజలు అందుకున్న గణనాధులను కోలాట ఆటపాటలు, నృత్యాలతో హంగామాగా గణపతులను నిమజ్జనం చేశారు. నెక్కొండలోని శ్రీఆదర్శయూత్, ఆర్యవైశ్య సంఘంతోపాటు పలువీధుల్లో ఏర్పాటుచేసినగణనాధులను చివరి రోజు ఘనంగా పూజలు నిర్వహించి ఏక రూప దుస్తులు ధరించి డాన్సులు, కోలాట నత్యాల నడుమ వైభవంగా ఊరేగించి ఊర చెరువులో నిమజ్జనం చేశారు. గణపతుల నిమజ్జన కోసం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ క్రేన్ ను ఏర్పాటు చెయ్యగా రెవిన్యూ, గ్రామపంచాయతి సిబ్బంది పర్యవేక్షణలో నిమజ్జనం చేపట్టారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు పత్రం



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో గీతా పారిశ్రామిక సహకార సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆయన నివాసంలో గురువారం రూ.10 లక్షల రూపాయల కమ్యూనిటీ భవనానికి మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం, పర్వతగిరి జెడ్పిటిసి బానోత్ సింగ్ లాల్, కుల పెద్దలు పట్టాపురం ఎల్లాగౌడ్, పల్లె ప్రకాష్, మందాపురం రాజు, మాచర్ల కుమార్ స్వామి, రంగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతిని జాగృతపరిచిన జాషువా కవిత్వం

కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్



నవతెలంగాణ-మట్టెవాడ

సామాజిక, ఆర్థిక, సాంఘిక, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వంతో, కూడిన సమాజ నిర్మాణం కోసం కుల మత జాతిని జాగతి పరిచిన జాషువా కవిత్వం ఆదర్శనీయమని కుల వివక్ష పోరాట సమితి వరంగల్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ అన్నారు.కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఉసిల్ల కుమార్ అధ్యక్షతన మహాకవి గుర్రం జాషువా 128వ జయంతి వేడుకలు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రామన్నపేట ఏరియాలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్ పాల్గొని జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా సాధారణ కవిత్వం కాకుండా సామాజిక ఆర్థిక సాంఘిక స్వేచ్ఛసమానత్వం సౌభ్రాతత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం కుల,మత జాతులన్నీ ఐక్యంగా జీవించాలని కోరుకుని తన కవిత్వం ద్వారా జాతిని జాగతి పరచిన వారిలో ముఖ్యులు మహాకవి గుర్రం జాషువా అని ఆయన ఆశయం కులరహిత సమాజ నిర్మాణం అని అందుకొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొంగర వరుణ్‌కుమార్, అనిల్‌కుమార్, సాయి, రాకేష్, ఐలయ్య, సంపత్, విజయ్ కుమార్, పాండు, అశోక్, యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని గ్రామ ఇంచార్జీలు సూర అశోక్, పేర్వారం తిరుమల రావు అన్నారు. మండలంలోని గుగులోతుతండా గ్రామంలో గురువారం అభి వృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలో సంక్షేమ పథకాల అమలు, జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలపై సమీక్ష, ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలకు సంక్షేమ పథకాల అమలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య మోతిలాల్, ఎంపీటీసీ, భూక్య భాస్కర్,ఉప సర్పంచ్ గుగులోతు అన్నమయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మూడు రవి, వార్డు సభ్యులు గుగులోతు భిక్షపతి, భూక్య యాకూబ్, పార్టీ నాయకులు గుగులోతు వీరన్న,బాల్య బలరాం, నర్సింహ,లక్ష్మణ్,భాస్కర్,స్వామి, రమేష్, సంతోష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

టీఏఎస్ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షుడుగా సుజిన్

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కొంకపాక గ్రామానికి చెందిన బొక్కల సుజిన్ ను, తెలంగాణ అంబేద్కర్ సంఘం విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా కన్వీనర్ గా ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య గురువారం నియామక పత్రాన్ని అందజేసినట్లు సుజిన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో సంఘం అభివద్ధి లో బాగంగా నిరంతరం కృషి చేస్తానని, నాపై నమ్మకం తో నియమించిన నర్సయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

గృహలక్ష్మితోనే పేదలకు ఆవాసాలు

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గహలక్ష్మి పథకంతోనే పేదింటి కలలు సాకారం కాబోతున్నాయని వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు.మండలం లోని కల్లెడ గ్రామంలో గురువారం గృహలక్ష్మి పథకం కింద మంజూరైన 16 మంది లబ్ధిదారుల ఇండ్లకు ముగ్గుపోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పలు పథకాలను అమలు చేసి అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపెల్లి శోభ, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, గ్రామ ఉపసర్పంచ్ చీనూరి సోమయ్య, చిరుత విజయ్, గహలక్ష్మి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-నెక్కొండ

నర్సంపేటలో చేపట్టనున్న మెడికల్ కళాశాల నిర్మాణ పనుల శంకుస్థాపనకు నెక్కొండ నుండి భారీసంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. నెక్కొండతోపాటు ఆయా గ్రామాల నుండి భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు వాహనాలలో తరలి వెళ్లారు. నెక్కొండ నుంచి సొసైటీ చైర్మన్ మారం రాము, ఉపసర్పంచ్ వీరభద్రం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, శివకుమార్, కష్టారావు,అబ్దుల్ నబీ, సాంబయ్య, భిక్షపతి, రాజు, రెడ్లవాడలో సొసైటీ చైర్మన్ సంపత్‌రావు, మండల ఉపాధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ వీరభద్రం,సాయిరెడ్డిపల్లి ఎంపిటిసి వినయకుమారి శ్రీనివాసరావు,ఉపసర్పంచ్ శ్రీనివాస్, అలాంఖానిపేటలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి,ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాసు, ఉపసర్పంచ్ నరసయ్య,మాజీ మార్కెట్ చైర్మన్ సోమయ్య, ఎంపీటీసీ రమాదేవి, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ బాలకష్ణ, మహబూబ్ నాయక్ తండా సర్పంచ్ పూర్ణ, పత్తిపాక, వెంకటాపురం, తోపనపల్లి, బొల్లికొండ, గొట్లకొండ,నెక్కొండ తండా, అజ్మీర మంగ్యా తండా, పిట్టకాయలబోడుతండాతోపాటు ఆయా గ్రామాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలతో నేతలు తరలి వెళ్లారు.

యూనివర్సిటీలను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

23వ రోజు చేరుకున్న విద్యార్థుల నిరాహార దీక్షలు



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పీహెచ్‌డి అడ్మిషన్‌లలో వీసీ రమేష్, రిజిస్ట్రార్ లు శ్రీనివాస రావు డీన్స్ అవినీతి అక్రమాలు జరగాయని విద్యార్థులు 23 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని యూనివర్సిటీలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా చేస్తున్నారని పట్టనట్లు వ్యవరిస్తున్నారన్నారు. కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులు 23 రోజులుగా పిహెచ్‌డి కేటగిరీ-2 అడ్మిషన్లపై న్యాయ విచారణ జరిపించాలని దీక్షలు చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం ఇలానే నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాన్ని ఉదతం చేసామని తెలిపారు.23వరోజు దీక్షలకు కె.యూ రిటైర్డ్ ప్రో.కూరపాటి వెంకటనారాయణ సంఘీభావం తెలిపారు.

ఈ దీక్షలో అరెగంటి నాగరాజు, మట్టెడ కుమార్,నిమ్మల రాజేష్,బొట్ల మనోహర్,అంకిల్ల శంకర్,ఎమ్.డి పాషా,కేతపాక ప్రసాద్, కాయిత నాగరాజు, టి.రమేష్, అమర్, సాయి, విజయ్, ప్రశాంత్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

కాంగ్రెస్ నేతలవి జూటా మాటలు


రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

మరిపెడ, నర్సంపేట, ములుగులో పర్యటన









నవతెలంగాణ-మరిపెడ/నర్సంపేట/ములుగు

మోటార్లకు మీటర్లు పెడతామని రైతును ఇబ్బందులకు గురి చేస్తున్న బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మం తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఏ ముఖం పెట్టుకొని తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు మళ్లీ వస్తున్నారని ఆయన ప్రధానిని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడలో తొర్రూరు, మరిపెడ 100 పడకల ఆస్పత్రుల శంకుస్థాపన మహోత్సవంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒక్కొక్క 100 పడకల ఆస్పత్రి సుమారు రూ.36 కోట్లతో నిర్మించనున్నామని, ఆరునెలల్లో పూర్తి చేస్తామన్నారు. 40 మంది డాక్టర్లు రానున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం రాకతో 3 వేల తండాలు గ్రామపంచాయతీలుగా మారాయని అన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలో 1100 కోట్లతో 24 అంతస్థులతో 2వేల పడకలతో హెల్త్ సిటీ నిర్మిస్తున్నామని, తద్వారా కిడ్నీ లివర్‌ట్రాన్స్ఫర్ చేయించుకోవచ్చని గుండె ఆపరేషన్ లో నిర్వహించుకోవచ్చు అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ రాష్ట్రానికి రాకపోవడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి రైతులకు అండగా ఉండాలని 30 వేల కోట్లు నిలుపుదల చేసిన ప్రభుత్వం భరిస్తూ రైతులకు భరోసాని ఇచ్చారన్నారు.

సీట్లు అమ్ముకొనే వారు రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే అమ్ముతారు...

సీట్లు అమ్ముకొనే వారు రేపు అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే అమ్ముతారని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేటలో ప్రభుత్వం ఇటీవల రూ. 183 కోట్లతో మంజూరు చేసిన వైద్య కళాశాలకు శంకుస్థాపన చేశారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో హరీష్‌రావు ప్రసంగించారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ దేశం మొత్తం మీద ఒకపాలసీ ఉండాలి కాదా ఒక్క తెలంగాణలో మాత్రమే రూ. 4వేలు పింఛన్ ఇస్తామని చెబితే నమ్మడానికి ఇక్కడి ప్రజలు సిద్ధంగా లేరని స్పష్టంచేశారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే ముందుగా కర్నాటక, చతీష్‌ఘడ్ రాష్ట్రంలో అమలు చేసి కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని హితువుపలికారు. ఒక నాడు పాలమూరు ప్రజల వలసలు..రైతు ఆత్మహత్యలు..కరెంటు కోతలు ఉంటే రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ఈ తొమ్మిదేండ్లలో శస్యశ్యామలం చేసి నిరూపించాడన్నారు. తొమ్మిదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్ది న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఒక్కసాగు నీటి రంగంలోనే కాదు విద్య,వైద్యరంగాల్లో అనూహ్యమైన మార్పులు తీసుకొచ్చారన్నారు. నాడు పరిమితంగా ఉన్న వైద్య కళాశాలలు నేడు 33 జిల్లాలో ఏర్పాటు చేసి ప్రతి లక్ష మందికి 22మంది ఎంబీబీఎస్ డాక్టర్‌ల లక్ష్యం తెలంగాణ రాష్ట్రం చేరుకొందన్నారు. ఏటా 10వేలమంది వైద్యులను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఒకనాడు హైదరాబాద్, వరంగల్‌లోని కేఎంసీ వైద్య కళాశాలలే ఉండేదని నేడు భూపాలపెల్లి, ములుగు, మహబూబాబాద్, నర్సంపేట వంటి ప్రాంతాలలో కళాశాలలను నెలకొల్పారని అన్నారు. వరంగల్ ఉమ్మడిజిల్లాలో కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టులతో గోదావరి నీళ్లు తెచ్చి ప్రతి ఒకరానికి సాగు నీరు అందిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ పార్టీ విజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, దళిత బంధు, గృహలక్ష్మీ పథకం మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు

మారుమూల గిరిజన ప్రాంతాల్లో అభివద్ధి పరుగులు పెడుతుందని, నగర పంచాయతీ గా ఉన్న ములుగు ప్రాంతం నేడు జిల్లా కేంద్రంగా ఏర్పడిందని, సమీకత కలెక్టరేట్ ,ఎస్పీ భవనం, వైద్యకళాశాలతో ములుగురూపు రేఖలు మారనున్నాయని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి ములుగు జిల్లాలో ఆయన పర్యటించారు. ప్రభుత్వం ఇటీవలే రూ.180 కోట్లతో మంజూరు చేసిన వైద్య కళాశాల నిర్మాణ పనులకు రూ.2కోట్ల36 లక్షల వ్యయంతో 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రూ.21.27లక్షలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ (ఎస్ఎన్‌సియూ) కేంద్రాన్ని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని తంగేడిమైదానంలో లబ్ధిదారులకు గృహలక్ష్మి, దళిత బంధు, జంగాలపల్లి గ్రామంలో నివసిస్తున్న ఇండ్లులేని నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ, జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు పర్సనల్ కిట్ల పంపిణీ, భారీ వర్షాలలో పల్లెల్లో ఉత్తమ సేవలందించిన 11 మంది వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. నేడు రూ.180 కోట్లతో నిర్మించే వైద్య కళాశాల పనులు ప్రారంభించుకున్నామని అన్నారు. వచ్చే సంవత్సరం నుంచి ములుగు జిల్లాలో వైద్య కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలకు ములుగు జిల్లా స్ఫూర్తి అందించిందని అన్నారు. ఉద్యమ సమయం 2002 లో గుతురు తండాలో 12 మంది గిరిజనుల గుడిసెలు కాలిపోయాయని, కిమానాయక్ అనే వ్యక్తి తన కూతురు వివాహం కోసం దాచిన 50 వేల రూపాయల తగలబడి పోయాయని కన్నీళ్లు పెట్టుకున్నారని, అప్పుడు ఉద్యమ నాయకుడు కేసీఆర్ సొంత ఖర్చులతో ఆ వివాహం జరిపించారని మంత్రి తెలిపారు. ములుగు నియోజకవర్గ పరిధిలో 10వేల586మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణ్ లక్ష్మీ పథకం కింద చెక్కులు అం దించామని అన్నారు. గృహలక్ష్మీ పథకాన్ని సైతం ప్రభుత్వం ఇంట్లో ఉన్న మహిళల పేరుపై మంజూరు చేస్తుందని తెలి పారు. గతంలో ఉన్న ప్రభుత్వ హయాంలో మూడు లక్షల ఎకరాల పోడు భూముల పట్టా పంపిణీ చేస్తే, నేడు సీఎం కేసీఆర్ నాలుగు లక్షల ఆరువేల ఎకరాల పోడు భూములను గిరిజనులకు పంపిణీ చేశారని అన్నారు.

ములుగు నియోజకవర్గ పరిధిలో 14 వేల ఎకరాల పంపిణీ జరిగిందని తెలిపారు.గిరిజనులకు పోడు భూములు పట్టా పంపిణీ చేయడంతో పాటు దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ రెవెన్యూ భూములతో సమానంగా పోడు భూములకు ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ములుగు ప్రాంతం నిరంతర పోలీసు కాల్పులతో, కరువు కాటకాలతో త్రాగునీటి ఇబ్బందులతో, అభివద్ధికి దూరంగా ఉండేదని, నేడు సీఎం కేసీఆర్ పటిష్టమైన శాంతి భద్రతలు ఏర్పాటు చేసి ప్రతి పల్లెకు అన్ని సౌకర్యాలు కల్పించారన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేశామని, గతంలో ప్రభుత్వ దవాఖానాలలో ప్రసవాల సంఖ్య 30శాతం ఉంటే నేడు 76.8శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతు న్నాయని, రాష్ట్రంలోనే ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రు లలో ప్రసవాలు నిర్వహించడంలో 87.1 శాతంతో రెండవస్థానంలో ఉందన్నారు. ములుగు జిల్లా ఆసుపత్రిలో 28 మంది డాక్టర్లు విధులు నిర్వహిస్తున్నారని, జిల్లాలోని 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 57 పల్లె దవఖానాల ద్వారా గ్రామస్థాయిలో ప్రజల వద్దకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం, ములుగు ప్రాంతాలలో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేసి కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లాలో వైద్య కళాశాలతో పాటు ములుగు ప్రాంతంలో 400పడకల ఆసుపత్రి ప్రజలకు సేవలు అంది స్తుందన్నారు. వచ్చే సంవత్సరం నుంచి 100కు పైగా వైద్య లు ములుగు జిల్లాలో సేవలు అందిస్తారని అన్నారు. జిల్లాలో సైతం 65తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశా మని, గిరిజనులకు విద్యలో ఉద్యోగాలలో 10 శాతం రిజర్వే షన్ కల్పించామని అన్నారు. గతంలో మారుమూల ప్రాంతా లైన ములుగు, మహబూబాబాద్, భూపాల్‌పల్లిలో వైద్యులు పనిచేసేవారు కాదని, డాక్టర్లు లేని చోట నేడు డాక్టర్ల ఉత్పత్తి జరిగే విధంగా వైద్య కళాశాలలను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. కొత్తగూడెం గంగారంలో గిరిజనేతర భూములకు సైతం రైతుబంధు ఉచిత కరెంటు పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం ప్రాంతానికి సాగునీటి అందించడం కోసం ములుగు ప్రాంతానికి గోదావరి జలాలు వచ్చే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ములుగు ప్రాంతంలో గృహలక్ష్మి పథకంకింద అదనంగా ఇండ్ల మంజూరు, ఏటూరు నాగారంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశాలను సీఎం కేసీఆర్ దష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసే విధంగా కషి చేస్తామని అన్నారు. కొత్తగూడెంలో నూతన ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, వెంటనే మంజూరు చేసి ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

మంత్రి వెంట రాష్ట్ర కౌన్సిల్ ఉపాధ్యక్షులు బండ ప్రకాష్, ఎమ్మెల్సీలు, జెడ్పీచైర్మన్ అంగోత్‌బిందు, తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు బానోతు శంకర్ నాయక్, హరిప్రియ, శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, కలెక్టర్ పీ.ప్రావీణ్య, జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎం చైర్మన్ గుగులోతు రామస్వామిలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఎ పిఓ అంకిత్, ఎస్పీ గౌష్ ఆలం, మాజీ ఎంపీ సీతారాం నాయక్, వాటర్ కార్పొరేషన్ చైర్మన్ వి ప్రకాష్, శాసనమండలి సభ్యులు తాత మధుసుధన్, తదితరులు పాల్గొన్నారు.

టెట్ నిబంధనలపై గరంగరం...

టీచర్ల పదోన్నతుల్లో అయోమయం
విద్యా శాఖాధికారుల వైఫల్యం
ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఉదాసీన వైఖరితో టీచర్ల పదోన్నతుల్లో గందరగోళం నెలకొంది. టెట్-2 (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్) పాస్ అయితేనే స్కూల్ అసిస్టెంట్‌ల పదోన్నతులకు అర్హులని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడంతో టీచర్లలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుంది. హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదులు సరైన అవగాహనతో వాదించేలా చేయడంలో విద్యా శాఖ ఉన్నతాధికారులు విఫలమయ్యారని టీచర్లు ఆరోపిస్తున్నారు. టీచర్ల పదోన్నతుల్లో టెట్-2 పాస్ అయితేనే స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు అర్హులని విద్యాహక్కు చట్టంలో పొందుపరిచారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖపట్టించుకోలేదు. ఉపాధ్యాయులకు ఈ విషయంలో అవగాహన కల్పించడంలో కూడా సర్కార్ నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. ఫలితంగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు వెబ్‌ఆప్షన్లుపెట్టుకునే సమయంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో టీచర్లుషాక్‌కు గురయ్యారు. ఏదేమైనా 2010 తరువాతనే 'టెట్' పరీక్షనిర్వహించడం ప్రారంభమైంది. అంతకుముందు నియమితులైన టీచర్ల పదోన్నతులకు టెట్-2 పాస్ అవసరం లేదని, 2010 తరువాత నియమితులైన టీచర్లకు ఇప్పుడు పదోన్నతులు ఇస్తూనే 5ఏండ్లలో టెట్-2 క్వాలిఫై కావడానికి అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

విద్యాశాఖ ఉన్నతాధికారులు ఉదాసీన వైఖరి టీచర్ల పదోన్నతుల విషయంలో శాపంగా మారింది. నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయులు టెట్-2 పాస్ అయినవారికే నిబంధనల ప్రకారం స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులు ఇవ్వాలని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు టెట్-2 పాస్ అయిన టీచర్లకే స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇవ్వాలని మధ్యంతరఉత్తర్వులు ఇచ్చింది. దీంతో టీచర్లలో ఆందోళన వ్యక్తమవుతుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యా హక్కు చట్టంలో భాగంగా ఉపాధ్యాయులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే టీచర్ల అర్హత పరీక్ష (టిఇటి) తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలని ఎన్‌సిటిఇ 2010లో ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా ఆగస్టు23, 2010 నుండి తప్పనిసరిగా ఉపాధ్యాయులు టెట్ పాస్ కావాలని, అంతకుముందు నియమితులైన వారికి టెట్ నుండి మినహాయింపును ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది. ఇందుకనుగుణంగా 2010 కంటే పూర్వం నియమితులైన టీచర్లకు టెట్‌నుండి మినహాయింపు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

252 పదోన్నతులు...

హన్మకొండ జిల్లాలో టీచర్ల పదోన్నతులకు సంబంధించి 252 పోస్టులను భర్తీ చేయనున్నారు. గణితం స్కూల్ అసిస్టెంట్ స్థానిక సంస్థలు 32 పోస్టులు, ప్రభుత్వం పరిధిలో 3, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్స్ ప్రభుత్వంలో 1, స్థానిక సంస్థల్లో 8, బయోలాజికల్ సైన్సెస్ స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వం పరిధిలో 7, స్థానిక సంస్థల్లో 41,ఉర్దూ మీడియంలో ప్రభుత్వ పరిధిలో 3, సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వంలో 9, స్థానిక సంస్థల్లో 52, తెలుగు స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వంలో 5, స్థానిక సంస్థల్లో 9, హిందీ స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వంలో 6, స్థానిక సంస్థల్లో 7, ఇంగ్లీష స్కూల్ అసిస్టెంట్స్ ప్రభుత్వంలో 4, స్థానిక సంస్థల్లో 12, ఉర్దూ స్కూల్ అసిస్టెంట్లు ప్రభుత్వంలో 1, స్కూల్‌అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) తెలుగుమీడియం ప్రభుత్వంలో 1, స్థానిక సంస్థలో 5, పిఎస్ హెచ్‌ఎం (తెలుగు) ప్రభుత్వంలో 5, స్థానిక సంస్థల్లో 41 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఈ పోస్టులన్నింటినీ పదోన్నతులతో భర్తీ చేయనున్నారు.

ఐదేళ్లలో క్వాలిఫై అయ్యే అవకాశమివ్వాలి : పెండెం రాజు,

యూటీఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి



రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం టెట్-2 పాస్ కావాలనే నిబంధన 2010 కంటే ముందు టీచర్లుగా నియమితులైన వారికి వర్తించదు. ఇప్పటికిప్పుడు పదోన్నతులు నిలిపివేయకుండా పదోన్నతులు ఇచ్చి వారికి 5 ఏండ్లలోపు టెట్-2 పాస్ కావడానికి అవకాశమివ్వాలి. హైకోర్టులో ప్రభుత్వ న్యాయవాదులకు ఈ విషయంలో విషయ అవగాహన కల్పించడంలో విద్యా శాఖ ఉన్నతాధికారులు విఫలమయ్యారు. దీంతో సర్కార్ విఫలమైంది. ఇప్పటికైనా ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి.

సంక్షోభాన్ని పరిష్కరించాలి : దామెర భిక్షపతి, యూటీఎఫ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు



హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులతో తలెత్తిన సంక్షోభాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. ప్రస్తుతం పదోన్నతులు ఇచ్చి అవసరమైతే ప్రత్యేక టెట్ నిర్వహించి ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలి. పదోన్నతులు పొందిన టీచర్లకు టెట్-2 పాస్ కావడానికి 3 లేదా 5 ఏళ్ల అవకాశమివ్వాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యాహక్కుచట్టంలో రూపొందించిన ఈ నియమాల వల్లనే ఈ సమస్య ఉత్పన్నమైంది.

ఈ విషయంలో విద్యాశా ఖాధికారులు అప్రమత్తమై ఉపాధ్యా యులకు అవగాహన కల్పించాల్సి వుండగా, అలా చేయలేకపోయారు.

నేడు బోటింగ్, ట్రెక్కింగ్ ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ

ప్రపంచ పర్యాటక దినోత్సవాల సందర్భంగా శుక్రవారం కాజీపేట బొడగుట్టలో ట్రెక్కింగ్, భద్రకాళి బండ్ వద్ద బోటింగ్ యూనిట్‌ను టూరిజం మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించనున్నారు. ఉదయం 9 గంటలకు కాజీపేట సమీపంలోని బొడగుట్టలో నిపుణుల సమక్షంలో ట్రెక్కింగ్‌ను మినిస్టర్ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభి స్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు భద్రకాళి బండ్ మీద బోటింగ్ యూనిట్ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో పంచాయత్ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,టూరిజం కార్పొరేషన్ యండీ మనోహర్ రావు,చైర్మన్ గెల్లు శ్రీనివాస్, చీఫ్ విప్ పశ్చిమ ఎంఎల్ ఏ దాస్యం వినయ్ భాస్కర్, ట్రైబల్ వెల్ఫేర్ మంత్రి సత్యవతి రాథోడ్, ఎంఎల్సీ బండా ప్రకాష్, ఎం పి పసునూరి దయాకర్, హనుమకొండ జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్, మునిసిపల్ కమిషనర్ రీజ్వాన్ బాషా తదితరులు పాల్గొంటారని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు

పేదల గుడిసెలపై బీఆర్ఎస్ గుండాల వీరంగాన్ని ఖండించాలి

కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పేదలు వేసుకున్న గుడిసెలపై బిఆర్ఎస్ గుండాల దాడిని కేవీపీఎస్ హన్మకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ తీవ్రంగా ఖండించారు. గురువారం గోపాలపూర్ చెరువు లో కార్పొరేటర్ సునీల్, బిఆర్ఎస్ గుండాలు గుడిసె వాసులపై దాడి చేయడం సరికాదన్నారు. గత సంవత్సరం కాలంగా పేద ప్రజలు గుడిసెలు వేసుకుని జీవనం కొనసాగిస్తున్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ పేద ప్రజల పై కర్రలతో రాళ్లతో దాడి చేసి రాక్షసంగా వ్యవహరించారని మండిపడ్డారు. గుడిసెలో ఉండేవారికి ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కార్పొరేటర్ సునీల్ అధికారం ఉందనే అహంకారం తో దాడి చేయించడం సరికాదన్నారు. పేద ప్రజలపై దాడి చేసిన గుండాలను వెంటనే ఆరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అన్నారు.

గోడ కూల్చడం సరికాదు

నవతెలంగాణ-ఆత్మకూర్

పందుల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్న కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ దుగ్యాల రమేష్ పందులకొట్టం కూల్చడం సరికాదని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోకిని రాజు అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆత్మకూరు పంచాయతీ పాలకులు, అధికారులు పందులకొట్టంను కూల్చడం సరికాదన్నారు. పందులపై ఆధారపడి తమ ఎరుకుల కుటుంబాలు జీవిస్తున్నాయని అన్నారు. ఈ విషయంపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం నాయకులు ఉన్నారు..

వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



మధ్యాహ్న భోజనం కార్మికులకు పెన్షన్ వేతనాల చెల్లింపుకు, బడ్జెట్ విడుదల చేయాలని, కొత్త , మెనుకు ,బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, అక్షయపాత్రకు అప్ప చెప్పాడాన్ని విరమించుకోవాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెలో భాగంగా హనుమకొండ లోని యూనివర్సిటీ లా కళాశాల ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన కార్యక్రమం జరిగినది.

సిఐటీయూ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, శ్రామిక మహిళ నాయకురాలు సిఐటియు జిల్లా నాయకురాలు నిడిగొండ రజిత హాజరై మాట్లాడుతూ జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలని పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని కోడిగుడ్ల కు అదనంగా బడ్జెట్ కేటాయించాలని వంటకు సరిపడా వంటగ్యాస్‌ను సబ్సిడీకే ఇవ్వాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలనివీరిపై రాజకీయ వేధింపులు అరికట్టాలని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్ సౌకర్యం కల్పించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

30న 'ఫాతిమా'లో మేరీస్ స్టెల్లా పూర్వ విద్యార్థినుల సమ్మేళనం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

విజయవాడ మేరీస్ స్టెల్లా కాలేజీ పూర్వ విద్యార్థినుల కాజీపేట చాప్టర్ సమ్మేళనం ఈనెల 30న కాజీపేటలోని ఫాతిమా గర్ల్స్ హై స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు మేరీస్ స్టెల్లా పూర్వవిద్యార్థినుల సంఘం ప్రతినిధి డాక్టర్ సిస్టర్ ఇన్యాసమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మేరీస్ స్టెల్లా కాలేజీలో గతంలో విద్యనభ్యసించిన ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు సమీప జిల్లాల్లోని పూర్వ విద్యార్థినులు ఈ సమ్మేళనానికి హాజరు కావాలని కోరారు. విజయవాడ దూరప్రాంతం కావడంతో అక్కడకు వచ్చి ఈ సమావేశాలకు హాజరు కావడం ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో కాజీపేట చాప్టర్ పరిధిలో ఫాతిమా గర్ల్స్ హై స్కూల్‌లో 30వ తేదీన మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశానికి మేరీస్ స్టెల్లా కాలేజీ డాక్టర్ సిస్టర్ లావణ్య, ఉషా కుమారి, డాక్టర్ జోసెఫీన్ ఎస్ రాని, విశాల, తులసి, స్వప్న హాజరవుతారన్నారు.

పీచరలో గణేశ్ నిమజ్జనంలో విషాదం

బీహార్ రాష్ట్ర యువకుడి మృతి

మతిపై అనుమానం వ్యక్తం చేసిన పీచర సర్పంచ్

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలంలోని పీచర గ్రామ పరిధి వెంకట శ్రీ స్టోన్ క్రషర్‌లో పనిచేస్తున్న బీహార్ యువకుడు రోహిత్‌కుమార్ (20) తండ్రి నాగపాశ్వాన్ గణేష్ నిమజ్జనం నిమిత్తం క్రషర్లోపల క్వారీ గుంతలో దిగి ఈత రాకపోవడంతో అనుమానాస్పద స్థితిలో మతి చెందిన విషాద సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రోహిత్ కుమార్ మృతి అనుమానాస్పదంగా ఉన్నట్లు పరిసరప్రాంతాల వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మతదేహం పై గాయాలు ఉండడం అనుమానాలకు తావిస్తోంది. వేలేరు ఎస్సై డి హరిత తెలిపిన వివరాల ప్రకారం మృతుని మామ అనిల్ కుమార్ పాశ్వాన్ ఫిర్యాదులో తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం నుండి వెంకటశ్రీ స్టోన్‌క్రషర్‌లో పనిచేయడానికి ఉపాధికోసం వచ్చిన అనిల్‌కుమార్‌పాశ్వాన్, పీకేష్‌కుమార్, వివేక్ కుమార్, రోహిత్ కుమార్ నలుగురు వ్యక్తులు వచ్చి పనిచేస్తున్నారు. ఈ క్రమంలో వినాయక నవరాత్రులు పురస్కరించుకొని క్రషర్‌లో వినాయక విగ్రహం ప్రతిష్ఠించి పూజలు చేశారు. బుధవారం రాత్రి గణేష్ నిమజ్జనం నిమిత్తం విగ్రహాన్ని క్రషర్ లోపల గల కుంటను తలపించే గుంతలో వేయడానికి వెళ్లిన అనిల్ కుమార్ పాశ్వాన్, పీకేష్ కుమార్, వివేక్ కుమార్, రోహిత్ కుమార్ లు కుంటలో దిగి నిమజ్జనం చేసారు. అనంతరం కుంట నుండి బయటికి వచ్చిన వారిలో రోహిత్ కుమార్ లేకపోవడాన్ని గమనించి క్రషర్ లో పనిచేస్తున్న వారితో కలిసి కుంటలో ఎంత వెతికినా అతని ఆచూకీ కనుగొనలేకపోయారు.గురువారం ఉదయం రోహిత్ కుమార్ మతదేహాన్ని గుర్తించారు. రోహిత్‌కుమార్‌కు ఈత రాకపోవడంతో కుంటలో మునిగి చనిపోయి నట్లు అతని మామ అనిల్ కుమార్ పాశ్వాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించినట్లు తెలిపారు.

మృతిపై అనుమానం : మేక రవిందర్, పీచర సర్పంచ్

ఈ సందర్భంగా పీచర సర్పంచ్ మేక రవిందర్ మాట్లాడుతూ క్రషర్‌లో యువకుడి మృతి విషయం తెలిసి గ్రామస్థులతో, వార్డు సభ్యులతో క్రషర్‌వద్దకి వస్తే తనను అనుమతించకపోవడం. గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని క్వారీ యజమానులు తరలించారని తెలుపుతూ బీహార్ యువకుడు రోహిత్ కుమార్ మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ హత్యా ? లేదా ప్రమాదవశాత్తు జరిగిందా తేల్చాల్సి ఉందన్నారు. క్రషర్ పనుల నిమిత్తం ఏర్పడిన లోతైన ప్రదేశం అది కుంట అని ఫిర్యాదుదారుడు తెలుపడం, క్రషర్ యాజమాన్యం నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి కంకరకోసం ఎంతలోతువరకు పేలుళ్ల జరుపవచ్చు. ప్రమాదం జరిగిన ప్రదేశం ఎంతలోతు ఉందో క్రషర్ యాజమాన్యం స్పష్టంగ తెలుపని పరిస్థితి ఉందన్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి ప్రజాప్రతినిధులను అనుమతించకపోవడం, క్రషర్ గేట్లకు యాజయాన్యం తాళాలు వేయడం లాంటి చర్యలు అనుమానాలకు తావిస్తుందని తెలిపారు. ఏది ఎమైనా పోలీసు వారి దర్యాప్తులో మతికి గల కారణాలు తెలిసే అవకాశం ఉంది.

కడియంను కలిసిన లోక్యతండ వాసులు

నవతెలంగాణ-వేలేరు

లోక్యతండ సర్పంచ్ మురావత్ అనురాధ లింగం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని ఆయన నివాసంలో గురువారం కలిశారు. గ్రామ ప్రజలు స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థిగా కడియం శ్రీహరిని సీఎం కేసీఆర్ ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ హై కమాండ్ కు కట్టుబడి ఉండి ఎంఎల్ఏ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు.

భగత్‌సింగ్ జయంతిని దేశరక్షణ దినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-హన్మకొండ

భగత్‌సింగ్ జయంతిని దేశరక్షణ దినంగా ప్రకటించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు, సౌత్ మండల కార్యదర్శి నోముల కిషోర్ అన్నారు. భగత్‌సింగ్ 116వ జయంతిని పుర స్కరించుకుని గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా డీవైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మంద సంపత్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ పాలనను వ్యతిరేకిస్తూ స్వాతంత్ర ఉద్యమంలో ఉవ్వెత్తున ఎగిసిన ఎర్ర యువ కిరణం భగత్‌సింగ్ అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతి యువకులకు చేస్తున్న అన్యాయాలపై కాలరాస్తున్న హక్కులపై డివైఎఫ్ఐ పనిచేస్తుందన్నారు. 23 ఏళ్ల యుక్త వయసులో ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ యువ కిశోరం షాహిద్ భగత్‌సింగ్ అని వారుగుర్తు చేశారు. అనంతరం నోముల కిషోర్ మాట్లాడుతూ పిన్న వయసులోనే స్వాతంత్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి తన ప్రాణాల్ని సైతం అర్పించిన షాహిద్ భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్ర అని పాఠ్యాంశాల్లో చేర్చాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు భారత స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా తిరుగుబాటు పతాకాన్ని ఎగుర వేశారని అన్నారు. వీరు స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రశ్రేణికి చెందిన వ్యక్తులుగా దేశభక్తికి మారుపేరుగా నిలిచారన్నారు. యావత్ భారతదేశ యువతకు స్ఫూర్తిని, ఉత్తేజాన్ని కలిగించదగ్గ భగత్‌సింగ్‌జీవితం ఆదర్శవంతమైందని అన్నారు. ఆయన ఆశయసాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

ఈ రోజు షాహిద్ భగత్ సింగ్ జయంతి సందర్భంగా 20మంది యువత జీవన్ వాలంటేరి బ్లడ్ సెంటర్ రక్తదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్, సముద్రాల అనీల్, పల్లకొండ శ్రీకాంత్, అనంతగిరి దేవేందర్, సతీష్, రవీందర్, మధు, సదానందం, చేరాలు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఆదర్శనీయం భగత్ సింగ్



హసన్‌పర్తి : దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన విప్లవవీరుడు భగత్‌సింగ్ యువతకు ఆదర్శనీయమని లిభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) జిల్లాఉపాధ్యక్షులు మంద సుచందర్ అన్నారు. డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యం లో ఎర్రగట్టు గుట్ట దగ్గర భగత్ సింగ్ 116వ, జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. దేశంలోని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలను, యువతను ఐక్యం చేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించారు. దేశ ప్రజలు బ్రిటిష్ పాలనలో దోపిడీకి అణచివేతకు గురైనరని, బ్రిటిష్ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దేశ సంపదను మొత్తం దోచుకున్నారని, ప్రజలను తీవ్రమైన హింసకు గురి చేశారని, ఎవరైనా ఎదురు తిరిగితే వారి మీద అనేక పుట్టిన కేసులు పెట్టారని, అనేక నిర్బంధాలను ఎదుర్కొని దేశం కోసం పోరాటం చేసే ప్రాణాలను తెంచిన భగత్ సింగ్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కుర్ర హర్ష ,ఎన్. మౌనిక, సుస్మిత, మెట్టు సమ్మన్న , కిరణ్,రమేష్, రమణారెడ్డి, చందు, సంతోష్ పాల్గొన్నారు.

పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



సుబేదారి : నేటితరం యువత విద్యార్థులు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ తెలిపారు. నేటితరం యువత విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు.హనుమకొండ లోని ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ముందు హాస్టల్ విద్యార్థుల తో కలిసి భగత్ సింగ్ 116 వజయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప వ్యక్తి భగత్‌సింగ్ అని అన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వంఅనే నినాదంతో భారతదేశ ప్రజల్లో గొప్ప చైతన్యం తీసుకువచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ అని అన్నారు .చిన్న వయసులోనే బ్రిటిష్ పార్లమెంటు మీద పొగ బాంబు వేసి బ్రిటిష్ వారిని గడగడలాడించి గొప్ప వ్యక్తి భగత్ సింగ్ మా దేశంనుండి మీరు వెళ్లిపోవాలని బ్రిటిష్ వారిని హెచ్చరించిన వీరుడు భగత్ సింగ్ అని అన్నారు. నేటితరం యువత విద్యార్థులు వారి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల కోసం ముందు నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, మంద వికాస్, మహేశ్వరి, నమిత, సుస్మిత, వసుధ, ఐశ్వర్య , వర్షిత, నవ్య, భవాని, అనూష, వేద, సరిత, పూజ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్, కార్పొరేటర్ అనుచరులను అరెస్ట్ చేయాలి

గుడిసెవాసులకు పట్టాలిచ్చి పక్కా గృహాలు నిర్మించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గురువారం హనుమకొండ రాంనగర్ లోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ గోపాలపురం భూపోరాట కేంద్రంలో గత 17 నెలలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసెవాసులు నిర్మించుకున్న ఇండ్ల పై వర్ధన్నపేట ఎమ్మెల్యే అండదండలతో స్థానిక కార్పొరేటోర్ సిరంగి సునీల్‌కుమార్ కొంతమంది అనుచర గూండాలతో మద్యం మత్తులో వచ్చి బుల్డోజర్ పెట్టి పేదల ఇండ్లను కూల్చి, అడ్డుకుపోయిన గుడిసెవాసులపై కర్రలు, రాళ్లతో తీవ్రంగా దాడికి పాల్పడ్డ కార్పొరేటర్ ను అతని అనుచర గూండాలను తక్షణమే అరెస్టులు చేయాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి ప్రభుత్వాధికారులను డిమాండ్ చేసారు.

గతంలో గుడిసెలు నిర్మిస్తున్న క్రమంలో స్థానిక గౌడ కులస్తులకు , స్మశాన వాటికకు స్థలం కావాలని అడుగగా అప్పుడే పార్టీ నాయకులు శ్మశానవాటికకు స్థలాన్ని వదిలి, స్థానిక కార్పొరేటర్ సమక్షంలోనే హద్దులు నాటడం జరిగింది అన్నారు అయినా ఇప్పుడు కావలసికొని ఎమ్మెల్యే అండదండలతో స్థానిక కార్పొరేటర్ ఆ ప్రాంతంలో టెంట్ వేసి, కుర్చీలు వేయించి సుమారు 100 మంది గూండాలకు తాగించి, జేసిబి



తీసుకవచ్చి స్వయంగా గుడిసెలన్నీ తొలగించండని చెప్పడం తో స్థానిక గుడిసెవాసులు తన ఇండ్లను రక్షించుకోవడం కోసం అడ్డుపోయి, వద్దని వేడుకోనగా కార్పొరేటర్ అనుచరు గుండాలు నానా బూతులు తిడుతూ గుడిసెవాసులపై కర్రలు, రాళ్ళ తో దాడులు చేసారు. ఇట్టి దాడికి కారణమైన కార్పొరేటర్ ని తక్షణమే అరెస్టు చేసి, కార్పొరేటర్ పదవి నుండి బర్తరఫ్ చేయాలనీ చక్రపాణి డిమాండ్ చేసారు.

లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలుడితో సహా ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు



నవతెలంగాణ-సుబేదారి

ఒడిషా నుండి హైదరాబాద్ కు గంజాయి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న దంపతులతో పాటు ఒక మైనర్ బాలుడిని ఇంతేజార్ గంజ్ పోలీసులు అరెస్టు చేసారని సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి తెలిపారు.వీరి నుండి 4లక్షల 70వేల రూపాయల విలువగల సూమారు 24కిలోల గంజాయితోపాటు మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈ అరెస్టు సంబంధించి సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ, బీహర్ రాష్ట్రం, సరస్పుప్రా జిల్లా చెందిన యోగేంద్ర రామ్ (30), వేదవతి దేవి (40) కొద్ది కాలంగా సహజీవనం చేస్తూ స్వగ్రామంలో రోజువారి కూలీ పనులు చేసేవారు. కూలీపనుల ద్వారా వచ్చే డబ్బులు వీరి అవసరాలకు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించా లనుకున్నారు. ఇదే సమయంలో బీహర్ రాష్ట్రం ఖట్సే ప్రాంతానికి గంజాయి అక్రమ రావాణా వ్యాపారి అయిన అఖిలేష్ తో పరిచయం అయింది. ఈ పరిచయంతో నిందితులు మరోమైనర్ బాలుడితో కల్పి ఒడిషా రాష్ట్రంలోని బరంపుర గ్రామ పరిసరాల్లో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసి అఖిలేష్ సూచనల మేరకు నిందితులు ముగ్గురు రైలులో ప్రయాణికులు వేషంలో ప్రయాణిస్తూ హైదరాబాద్ కు చెందిన అరవింద్ గంజాయి విక్రయదారుడికి గంజాయిని గత కొద్ది కాలంగా అందజేసేవారని డి సి పి తెలిపారు. ఇందుకోసం పోలీసులు అరెస్టు చేసిన నిందితులు గంజాయి విక్రయదారులు ఐదువేల రూపాయలను అందజేసేవారు.

ఇదే రీతిలో బుధవారం రోజున ఈ స్మగ్లర్ల ముఠా 24 కేజీల గంజాయి పదకొండు చిన్న చిన్న ప్యాకేట్లగా తయారు చేసి బ్యాగుల్లో రహస్యంగా భద్రపర్చుకోని ఒడిషా నుండి హైదరాబాద్ వెళ్ళే రైలులో ప్రయాణించే క్రమంలో పోలీసులకు అనుమానం రాకుండా వుండేందుకుగాను నిందితులు వరంగల్ రైల్వే స్టేషన్ దిగి హైదరాబాద్ కు మరో రైలులో వెళ్ళేందుకు రైల్వేస్టేషన్ ముందుగా అనుమానస్పదంగా తిరుగు తున్నట్లుగా ఇంతేజార్‌గంజ్ పోలీసులకు సమాచారంతో స్థానిక రైల్వే ప్రోటెక్షన్ పోలీసుల సహకారంతో గంజాయి స్మగ్లర్ల ముఠా పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. వారి బ్యాగులను తనీఖీ చేయగా బ్యాగుల్లో గంజాయిని గుర్తించి పోలీసులు నిందితులను అరెస్టు విచారణ నిమిత్తం ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ గంజాయి స్మగర్ల పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ కొమురెల్లి, పోలీస్ సిబ్బందిని సెంట్రల్ జోన్ డిసిపి అభినందించారు.

ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి

సీఐటీయూ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ జిల్లా ఆశా కార్యకర్తల నిరవధిక సమ్మెకు సంఘీబావం తెలియజేసిన సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు కాసు మాధవి సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్‌వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పిఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, పని భద్రత కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్‌గా 5లక్షలు చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబరు 25 వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిఐటియు రాష్ట్ర కమిటీగా మరియు పశుమిత్ర వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ నుండి సంపూర్ణ సంఘీబావం తెలియజేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు గత పద్దెనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారు. గ్రామీణ స్థాయి పేదలకు ప్రాథమిక ఆరోగ్య సూచనలు, సలహాలు ఇస్తూ, ఇన్స్టిట్యూషనల్ డెలివరీలు చేయిస్తూ, మాత - శిశు మరణాల రేటు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వైద్య ఆరోగ్య వ్యవస్థకు మూల స్థంభాలవలె పనిచేస్తున్న ఆశాలకు ప్రభుత్వం ఫిక్స్ వేతనం చెల్లించకపోవడం సరైనది కాదు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే వివిధ ఆరోగ్య పథకాలు, సంక్షేమ పథకాలు



గ్రామ స్థాయికి తీసుకుపోతున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు లేక, ఆకలితో అలమటిస్తూ గత్యంతరం లేని పరిస్థితులలో సమ్మె బాట పట్టిన ఆశాలకు సిఐటియు, సిఐటియు అనుబంధ కార్మిక యూనియన్లు, ఇతర ట్రేడ్ యూనియన్లు అండగా ఉన్నాయని ప్రభుత్వం వెంటనే ఆశాలను చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.

ఏకశిలపార్కులో మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వంట కార్మికులు తమ సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కారం చేయాలని వినూత్న నిరసనలో భాగంగా బతుకమ్మ ఆటల పాటలతో నిరసన తెలిపారు. హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద తెలంగాణ. మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసి)ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్క్ ముందు 9వ రోజు సమ్మెలో భాగంగా వంట కార్మికులు ఈ వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని, గౌరవ వేతనం వంట కార్మికులకు రూ.3 వేలు జూలై నుండి అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటన చేసినా ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని, అప్పుల పాలై వంట చేస్తూ నానా ఇబ్బందుల పాలైతున్నామని తెలిపారు. సమ్మె తొమ్మిది రోజుల పాటు కొనసాగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మమ్ములను పట్టించుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సమస్యల పరిష్కారం చేయాలని నిత్యావసర వస్తువుల ధరలను అనుగుణంగా 25 రూపాయలు ప్రతి విద్యార్థికి రోజువారిగా అందించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని తమగోడు పట్టించుకొని సమ్మెను విరమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని ధర్మల రామ్మూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గడ్డం లలిత, విజ య, కవిత, రమా, జనగాని లక్ష్మి, ఐలయ్య, పద్మ, ఐలమ్మ పాల్గొన్నారు.

రైతు ఆత్మహత్యల నివారణే స్వామినాథన్‌కు నివాళి

నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశంలో రైతుల ఆత్మహత్యల నివారించడమే డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ కు మనమిచ్చే నిజమైన నివాళి అని ఏఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్ రావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ బీరం రాములు అన్నారు. హరిత విప్లవ పితామహుడు, రైతు బాంధవుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అనారోగ్యంతో గురువారం మరణించడం పట్ల చందర్‌రావు, రాములు సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం రైతు పండిం చిన పంటలకు నిర్ణయిస్తున్న ఎంఎస్పిని, అదనంగా ధర నిర్ణయించాలని తద్వారా రైతుల ఆత్మహత్యలు నివారించడం సాధ్యమవుతుందని చెప్పారని గుర్తు చేశారు. ఆయన మృతి భారత రైతాంగానికి తీరని లోటని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఈద్ ములక్ ఉన్ నబి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎస్ ఎం హుస్సేన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టారు . సోదరి భావంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం మానవాళినికి విలువైన సందేశాలు ఇచ్చిన మహెూన్నత వ్యక్తి మహమ్మద్ ప్రవక్త. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ఆ అల్లాహ్ దీవెనలు మనపై ఉండి, అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ,అని ముస్లిం సోదర సోదరీమణులకు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు హుస్సేన్ తెలిపారు. ఈ పండుగను జరుపుకుంటాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మత పెద్ద లు మరియు కమిటీ సభ్యులు ఏం డి నభి సాహెబ్, న్యాయ సదర్ ఎండి రహీం, ఇమామ్, యాకూబ్ పాషా, మెహబూబ్, భాష, కాజా, వజీర్, సలీం ,అమీర్, జావీద్, ఖాన్ ,జల్కర్, జుల్ఫాకర్, బబ్లు ,మోనో, ఆసిఫ్ సంతోషంగా పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యం తోనే రాష్ట్ర స్థాయి గుర్తింపు

నవతెలంగాణ-లింగాలఘనపురం



అధికారుల సూచనలు, సలహలకు తోడు గ్రామ ప్రజల సహయ ,సహకారాలు,భాగస్వామ్యం తోనే సిరిపురం గ్రామానికి స్వచ్ఛ సర్వేక్షన్ 2023 లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని సిరిపురం, మాణిక్యాపురం ఎంపిటిసి సభ్యులు బర్ల మాధవి కుమార్ అన్నారు. గురువారం మండలం లోని సిరిపురం గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సిరిపురం గ్రామానికి జిల్లా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డు పొందింది. దీనికి కషి చేసిన గ్రామ సర్పంచ్ కార్యదర్శి, ఎఎన్ఎం, ఆశాలు, అంగన్వాడీ టీచర్స్, వీవోఏ, పరిశుద్ధ కార్మికులను గురు వారం ఘనంగా ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్ సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా, మండల స్థాయి అధికారుల సూచనలు, సలహాలు పాటించుతూ గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. ఇందుకు ప్రజల భాగస్వామ్యం తోనే సాధ్యమైందన్నారు. జాతీయ స్థాయిలో లో కూడా అవార్డు రావాలని కోరుకున్నారు.. మా శ్రమ ను గుర్తించినందుకు సిబ్బంది ఎంపీటీసీ బర్ల మాధవకుమార్ కి కృతజ్ఞతలు తెలియజేసారు.

బదిలీలు పదోన్నతుల ప్రక్రియ కొనసాగించాలి: టిపిటిఎఫ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



పాఠశాలల విద్యారంగం ఖాళీలతో కునారిల్లిపోతున్నందున ప్రభుత్వం పాఠ శాల విద్యా రంగ అవసరాలు, విద్యార్థుళ శ్రేయస్సును దృష్టిలో ఉంచు కొని ప్రస్తుతం సీనియారీటీ మేరకు సెకండరీ గ్రేడ్ సమాన స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతిని కల్పించాలని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ గురు వారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2 ఉత్తీర్ణులైన వారికే స్కేల్ అసిస్టెంట్ పదోన్నతులివ్వాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో జాతీయ విద్యా మండలి ఉత్తర్వుల మేరకు ఆగస్టు 2010కి ముందు సర్వీసులో చేరిన ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడిందని, ఆ తరువాత ప్రత్యక్ష నియామకం ద్వారా సర్వీసులో చేరిన వారికే టెట్ ఉత్తీర్ణత తప్పని సరి అని పేర్కొన్నారు. హఠాత్తుగా టెట్ ఉత్తీర్ణులైతేనే పదోన్నతి అనడంతో ప్రమోషన్‌ల కోసం ఎదురు చూస్తున్న ఉపాధ్యాయులకు ఆశనిపాతమైందని, విద్యారంగ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. పోస్టులకు సరిపడు అభ్యర్థులు లేనందున రాష్ట్ర ప్రభుత్వం తీర్పుపై సమీక్షకు అప్పీల్ చేయాలని, జాతీయ ఉపాధ్యాయ విద్యాయ మండలి అనుమతితో ప్రమోషన్ పొందిన వారు టెట్ ఉత్తీర్ణత పొందడానికి నిర్దిష్ట గడువు విధిస్తూ ప్రస్తుతం ప్రమషన్‌లు కల్పించి ప్రభుత్వ పాఠశాల విద్యా వ్యవస్థలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

పాలకుర్తిలో యుద్ధ వాతావరణం

పోటా పోటీగా బిఆర్ఎస్, కాంగ్రెస్ నిరసన ర్యాలీలు

పోలీసులకు తలనొప్పిగా మారిన నిరసనలు

ఇరు వర్గాలకు నచ్చచెప్పిన డిసిపి సీతారాం

ఎన్నికల వాతావరణాన్ని తలపించిన పాలకుర్తి

నవతెలంగాణ-పాలకుర్తి



సామాజిక మాధ్యమాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో బి ఆర్ ఎస్ నాయకుల ఫిర్యాదుతో కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజపై పోలీసులు కేసులు నమోదు చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ అక్రమ కేసులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అఖిలపక్ష సమావేశం అనంతరం శాంతియుతంగా అఖిలపక్ష నాయకులు ర్యాలీతో పాలకుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లాలని నిర్ణయించుకోవడంతో అఖిలపక్ష నాయకులకు అనుమతులు లేవని పోలీసులు తేల్చి చెప్పారు. సామాజిక మాధ్యమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష పార్టీల నాయకులు మంత్రి ఎర్రబెల్లి పై తప్పుడు ప్రచారం చేయడంతో అంతకుముందే బిఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో మూడు గంటల పాటు నిరసన రాస్తారోకో చేపట్టారు. అఖిలపక్ష సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు నిరసన తెలుపడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ర్యాలీగా బయలుదేరడంతో ఏసీపీలు రఘు చందర్, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దనే భారీ బందోబస్తు నిర్వహించి ర్యాలీని వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు అఖిలపక్షం నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుకు దూసుకెళ్లారు. పోలీసులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. తోపులాటలో ఏసీపీ శ్రీనివాసరావు తో పాటు మహిళ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంతి తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రిందపడిపోయారు. దీంతో ర్యాలీగా బయలుదేరిన కాంగ్రెస్ పార్టీతో పాటు అఖిల పక్ష నాయకులను పోలీసులు భారీ బందోబస్తుతో అడ్డుకున్నారు. ముందస్తు చర్యలో భాగంగా పోలీసు వాహనాలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. అంతకుముందే రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ కార్యకర్తలు నిరసన తెలుపుచున్నారు. ఇరు పార్టీల నిరసనలతో ఒక్కసారిగా పాలకుర్తి రాజీవ్ చౌరస్తా యుద్ధ వాతావరణన్ని తలపించింది. జనగామ డిసిపి సీతారాం ఇరు పార్టీల నాయకులను నచ్చ చెప్పారు. ఎలాంటి గొడవలు జరగకుండా సంవయనం పాటించాలని సూచించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసేందుకు బయలుదేరడంతో రాజీవ్ చౌరస్తాలో ఒక్కసారిగా ఎన్నికల వేడి రాజుకుంది. ఆయా పార్టీల నాయకులు కార్యకర్తల నినాదాలతో పాలకుర్తి చౌరస్తా హెూరెత్తింది. ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పరస్పర దాడులకు యత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ప్రజలకు అభివాదం తెలిపారు. రాజీవ్ గాంధీ విగ్రహంపై ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు చెప్పులు విసిరారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ జెండాను కట్టడంతో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ జెండాను తొలగించి బిఆర్ఎస్ జెండాను రాజీవ్ గాంధీ చేతిలో పెట్టారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ జండాను తొలగించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్కు చేరుకొని ఫిర్యాదు చేశారు. నిరసన ర్యాలీలతో పాలకుర్తి హెూరెత్తడంతో పోలీసుల అప్రమత్తత తో ఎలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టారు. అనంతరం నిరసనలు సద్దుమనగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులుగా మహేశ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



వికలాంగుల హక్కుల కోసం దశాబ్ద కాలంగా కృషి చేస్తున్న అంతగల్ల మహేశ్ కలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎంపికయ్యారు. గురువారం నియామకానికి సంబంధించిన పత్రాన్ని ఆ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు తుడుం రాజేందర్, రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లసాని నర్సింహులు జనగామలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వికలాంగుల హక్కుల కోసం, వికాలంగుల ఐక్యత కోసం అన్ని సంఘాలను కలుపుకొని మరింత కృషి చేస్తానని చెప్పారు.

అతిథి అధ్యాపకుల ధరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని శామీర్‌పేట మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేయడానికి మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటని, మైక్రో బయోలజి, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టుల్లో ఒక్కో పోస్టు ఖాళీగా ఉందని, జనరల్ అభ్యర్థులు ఆయా సబ్జెక్టుల్లో 55 శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. పిహెచ్‌డి, నెట్, సెట్, బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు అక్టోబర్ 3లోపు ధరఖాస్తులను కళాశాలలో అందజేయాలని, మరిన్ని వివరాల కొరకు 9949698695, 8897538351 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అక్టోబర్ 1న గౌడ గర్జన సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-జఫర్ గడ్

రాష్ట్ర జనాభాలో 12 శాతం ఉన్న గౌడులు ఐక్యమై అక్టోబర్ 1న జరుగు గౌడ గర్జన సభను జయప్రదం చేయాలని వరంగల్ ఉమ్మడి జిల్లా గౌడ జేఏసీ కో కన్వీనర్ గడ్డం రాజు గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలో గురువారం గౌడ సంక్షేమ సంఘం మండల మూలోనే అన్ని గ్రామాల గౌడ గీత కార్మిక సొసైటీలా ఆధ్వర్యంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గడ్డం రాజు గౌడ్ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు అసెంబ్లీ జనరల్ స్థానాల్లో ఖచ్చితంగా ఒక్క సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో గౌడులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం గౌడలను విస్మరించిందని దుయ్యబట్టారు. గౌడ జనాభా ప్రకారం రాజకీయాలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని,రాష్ట్ర బడ్జెట్ లో 5 వేల కోట్ల రూపాయలు ఇవ్వాలి,ప్రమాదవశాత్తు మరణిస్తే ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా 10 లక్షలు రూపాయలు ప్రకటించాలని కోరారు. 560 జీవో ప్రకారం ప్రతి గౌడ సొసైటీకి ఐదు ఎకరాల భూమి, గౌడ కులస్థుల కోసం 10 లక్షల తో గౌడ బంధు ఏర్పాటు చేయ్యాలని, గీతా కార్మికుల మరణాలను తగ్గించేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా సేఫ్టీమోకులు, మోపెడ్ వాహనాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. , ఈ సభకు వరంగల్ ఉమ్మడి జిల్లాలోని గౌడ కులస్తులు లిఇంటికి ఒకరు...ఊరికో బండి గౌడ గర్జనకు రాండిలి వాహనం... పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా వేలాదిగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీ కేస్ జిల్లా నాయకులు నాగిని యాదగిరి గౌడ్,మండల వివిధ గ్రామాల గౌడ సొసైటీ అధ్యక్షులు కోల్కొప్పుల రాజు గౌడ్, చిర్ర చందర్ గౌడ్ ,కోల సమ్మయ్య గౌడ్, తాళ్లపల్లి మహేందర్ గౌడ్ ,మేరకు మహేందర్ గౌడ్ ,మెరుగు నరసింహ గౌడ్, కొడిమాల నాగరాజుగౌడ్ ,మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ,మేడిపల్లి శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

మహిళల హక్కుల్ని కాలరాస్తున్న బిజెపిని గద్దె దించాలి



ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల హైమావతి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్/జనగాం

మహిళల హక్కుల్ని కాల రాస్తున్న బిజెపిని గద్దె దించాలని ఐద్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు బత్తుల హైమావతి అన్నారు. అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ఐద్వా ర్యాలీని జయప్రదం చేయాలని జనగామ పట్టణంలో ప్రారంభమైన జీపు జాత లింగాల ఘన్పూర్. దేవరపుల. మీదుగా పాలకుర్తి కి చేరుకుంది. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద హింస హత్యలు.అత్యాచారాలు దాడులు పెరిగాయి అన్నారు ముఖ్యంగా మైనర్ బాలికలపై హత్యలు అత్యాచారాలు పెరిగాయి ఉత్తర ప్రదేశ్ అత్యాచారాల్లో మొదటి స్థానంలో ఉందన్నారు బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల స్వేచ్ఛ స్వాతంత్రాలపై బతుకుదెరువుపై ముందడుగు లేనివిధంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మహిళలు ఏమి మాట్లాడాలి ఏ ఆహారం తినాలి ఏ బట్టలు కట్టుకోవాలి ఎంతమంది పిల్లల్ని కనాలని బిజెపి నాయకులు శాసిస్తున్నారు అత్రాస్ ఘటన భారతదేశాన్ని కుదిపేసిన సంగతి మనం చూసాం మణిపూర్ మారణ హెూమం ఘటన ప్రపంచవ్యాప్తంగా భారత దేశ ప్రతిష్టను మంట కలిపిందన్న ఈ ఘటనలపై నోరు విప్పని మోడీ బిజెపి ప్రభుత్వం హఠాత్తుగా మహిళలపై ప్రేమతో 33% మహిళా రిజర్వేషన్ బిల్లు గుర్తుకొచ్చిందని అన్నారు బిజెపి అధికారంలోకి వచ్చే ముందు మేనిఫెస్టోలో మహిళా రిజర్వేషన్ బిల్లును పెట్టిందని కానీ 9.30 సంవత్సరాల్లో మహిళా బిల్లు గుర్తుకు రాలేదన్నారు ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ముగింపు సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి అందరిని ద్రాక్ష లాగా తక్షణమే అమలు చేయకుండా జనగణన నియోజకవర్గాల పునర్విభజన తర్వాత బిల్లు అమల్లోకి వస్తుందని చెప్పటం యిలా మోసం చేయడ మే అన్నారు ఎన్నడూ లేని విధంగా బీజేపీ పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు 2014లో గ్యాస్ బండ 410 ఉంటే ఈరోజు 1200 రూపాయలు పెంచిందన్నారు 200 తగ్గించి కొండంత పెంచి గోరంత తగ్గించి గొప్పలు ఇంకొకరిని ఎలా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి అల్పాహారం నుండి సూది పిన్నిసు పై జీఎస్టి వేసి పేదల రక్తాన్ని పీల్చుతుందన్నారు వాడు జనగామ తాలూకా దోపిడీ ఎదిరించిన ఐలమ్మ స్ఫూర్తితో గరిట తిప్పే చేతుల్ని తుపాకులు పట్టించిన మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో మహిళలు బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి జనగామ జిల్లా చరిత్రను మరోసారి ప్రజలకు తెలియజేయాలని అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే ఐద్వారా ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చినరు.కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శి ఇర్రి అహల్య, ఎండి షబానా, చీర రజిత, మోకు భవాని, బి అంజమ్మ, ఈ కళ్యాణి, డి రాములమ్మ, ఏం జయ,ప్రజాసంఘాల నాయకులు చిట్యాల సోమన్న, సోమసత్యం, సోమ అశోక్ బాబు, బెల్లి సంపత్, శ్రీలత, తోటకూరి శాంతమ్మ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నరసింహులపేట

మరిపెడ పట్టణంలో నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 100 పడకల సామర్థ్యంతో నిర్మించనున్న ఈ ఆసుపత్రిలో ప్రాంత వాసులకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. గురువారం ఆరోగ్య,ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నారు. నరసింహుల పేట మండల కేంద్రంలోని మండలంలోని అన్ని గ్రామాల నుండి మంత్రి హరీష్ రావు బహిరంగ సభకు తరలి వెళ్లినట్లు స్థానిక ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైదం దేవేందర్, స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు మెరుగు శంకర్, ఎంపీటీసీల పూర్వం అధ్యక్షులు రవి నాయక్ వివిధ గ్రామాల నుండి సర్పంచులు ఎంపీటీసీలు వార్డు సభ్యులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలి వెళ్లారు.

రెండో విడత గొర్రెలు పంపిణీ వేగవంతం చేయాలి

అక్టోబర్ 5న కలెక్టర్ ఆఫీస్ ముట్టడి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని, అక్టోబర్ 5వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండలం కంటే పాలెం గ్రామంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ సొసైటీ సమావేశం సొసైటీ అధ్యక్షులు కొండ వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జయంతి జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ హాజరై కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని అక్టోబర్ 5వ తేదీ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు వేలాదిమంది గొల్ల కురుమలు హాజరై ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో యాకయ్య, డేగ కుమారస్వామి, బోర స్వామి, కొండ రాము, లక్ష్మణ్, తీరుగాని నరసయ్య, అమడగాని రాజమౌళి, ఆవుల హుస్సేన్, ఎర్నాయాకయ్య, రామసాని మల్లయ్య ఆబోతు సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక వివేకనంద సెంటర్ లో స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఖేలో సాయికుమార్ మాట్లాడుతూ.. సుదీర్ గంగా రెండు వందల సంవత్సరాలు పరిపాలించిన బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడ లాడించిన షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. వివేకానంద సెంటర్లో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు భరతమాత దాస్య సుంకాలు విముక్తి కోసం. అతి చిన్న వయసులోనే పోరాట బాట పట్టి 23 సంవత్సర కాలంలోనే ఉరికామూన్ని ఎక్కిన చరిత్ర ఉన్న నాయకుడు భగత్ సింగ్ అని అన్నారు. దేశ స్వతంత్రం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్క చేయలేదని. భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు . అలాంటి భగత్ సింగ్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మన హక్కులు మన సమస్యలు పరిష్కరించుకోవాలంటే పోరు బాట పట్టాలని భగత్ సింగ్ ని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమం నిర్వహి ంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సూర్య ప్రకాష్. జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి. గర్ల్స్ నాయకురాలు మహేశ్వరి, శ్రావ్య శ్రావణి,పూజిత, లిఖిత విద్యార్థినులు పాల్గొన్నారు.

రూ.వందల కోట్లతో అభివృద్ధి కాంగ్రెస్ నాయకులకు కనబడుట లేదా..?

మంత్రి ఎర్రబెల్లి ని విమర్శిస్తే ఊరుకోం బిఆర్ఎస్

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్ అధ్వర్యంలో నిరసన, రాస్తారోకో

నవతెలంగాణ-పాలకుర్తి



వందల కోట్లు వెచ్చించి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గం అభివద్ధి చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులకు కనబడుట లేదా అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు సామాజిక మాధ్యమాల్లో మంత్రి ఎర్రబెల్లిని విమర్శిస్తూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మూడు గంటల పాటు రాస్తారోకో, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావు, కొడకండ్ల, పాలకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు ఎర్రబెల్లి రాఘవరావు, ముస్కు రాంబాబులు మాట్లాడుతూ రైతాంగానికి సాగునీరు అందించేందుకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి చెన్నూర్ రిజర్వాయర్లను అభివద్ధి చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం పట్ల మండిపడ్డారు. పాలకుర్తిని పర్యాటక కేంద్రంగా మార్చాలని దఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి వలిమిడి బొమ్మెర ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివద్ధి చేశాడని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పాలకుర్తి నియోజకవర్గం లో ప్రతి ఇంటికి అందే విధంగా మంత్రి ఎర్రబెల్లి కషి చేస్తున్నాడని తెలిపారు. అభివద్ధి సంక్షేమ పథకాలు జరుగుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళులేని కబోధులుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గం లో 500 జనాభా గలిగిన ప్రతి తండా ఆవాస ప్రాంతాలను గ్రామపంచాయతీలుగా చేశారని ప్రతి ఆవాస ప్రాంతానికి తండాకు బీటీ రోడ్డు నిర్మాణాలతో పాటు సిసి రోడ్లను నిర్మించిన ఘనత మంత్రి ఎర్రబెల్లి దేనిని అన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు 24 గంటల నాణ్యమైన విద్యుత్ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదని, కళ్యాణ లక్ష్మి తో పాటు షాదీ ముబారక్ అందిస్తూ పేదల మన్ననలు మంత్రి ఎర్రబెల్లి పొందుతున్నారని తెలిపారు. అభివద్ధి సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా ఉండే విధంగా అభివద్ధి చేస్తున్నాడని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తున్న ఎర్రబెల్లిని విమర్శిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలను వేదికగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తే రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చరించారు. రాస్తారోకో నిరసన కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు మాటూరి యాకయ్య, గూడ దామోదర్, బత్తిని గోపాల్, చింతకింది ఉపేందర్, ధారావత్ యాకూబ్ నాయక్, లావుడియా అశోక్, గిలకత్తుల సుధాకర్, పోశాల పవన్, సాయి, పులి ఐలోని తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట అంగడి వేలం

రూ.కోటి 5 లక్షలకు దక్కించుకున్న గుత్తేదారు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లింగాలగణపురం మండలం నవాబుపేట అంగడిని వేలం పాటలో రూ.కోటి 5 లక్షలకు ఓ గుత్తేదారు దక్కించుకున్నారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేలం పాటలో 13 మంది గుత్తేదారులు పాల్గొన్నారు. వీరితోపాటు ఒక ఈ-టెండర్ దాఖలైంది. ఆద్యాంతం వేలంపాట పోటాపోటీగా సాగింది. ఈ వేలం పాటలో నెల్లుట్లకు చెందిన గుర్రం బాలరాజు గౌడ్ అనే గుత్తేదారు రూ.కోటి రూపాయలకు పాడగా మరో గుత్తేదారు రూ.కోటి 500 వరకు పాడారు. కాగా నవాబుపేట గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ గౌడ్ అనే గుత్తేదారు రూ.కోటి 5 లక్షలకు టెండర్ ద్వారా అంగడిని దక్కించుకున్నారు. గత సంవత్సరం కంటే రూ.18 లక్షల 8 వేలు అధికమని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖకు చెందిన గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.లక్ష్మీ ప్రసన్న, పర్యవేక్షకులుగా గ్రేడ్-1 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మోహన్, కోటూరు దేవస్థానం ఈవో వంశీ, జూనియర్ సహాయకులు కుర్రెముల మోహన్ గౌడ్, సిబ్బంది ఎల్లా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా సందీప్

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఎన్ ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఎడ్ల సందీప్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు భాలమూరి వెంకట నరసింహారావు గురువారం ప్రకటన విడుదల చేసిన. మండలంలోని రఘునాథ్ పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల సందీప్ ఎం ఎస్ యు ఎ మండల అధ్యక్షుడిగా ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలియజేశారు.

రూ. 2కోట్ల 50 లక్షలతో రామన్నగూడెం గ్రామ అభివృద్ధి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని రామన్నగడెం గ్రామ అభివద్ధి కోసం ఆర్ అండ్ బి నిధులనుండి రెండు కోట్ల 50 లక్షలు కేటాయించారని కెసిఆర్ కేటీఆర్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు పిఎసిఎస్ నెల్లికుదురు చైర్మన్ కాసం లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు గ్రామ సర్పంచ్ పద్మా సాయిలతో కలిసి గురువారం పాలాభిషేకం నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామన్నగూడెం అభివద్ధి గత పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని నేడు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అయిన తర్వాత ఈ రామన్నగూడెం తో పాటు మండలాన్ని అన్ని రంగాలుగా అభివద్ధి పరిచేందుకు కోట్లాది రూపాయలు వివిధ రకాల నిధుల నుండి తీసుకువచ్చి మండలంలోని వివిధ గ్రామాల అభివద్ధి పూర్తిస్థాయిలో చేసేందుకు కషి చేస్తున్న వ్యక్తి కేవలం ఎమ్మెల్యే శంకర్ నాయక్ అని అన్నారు ఎన్నో రకాల మౌలిక వసతులకు ఏర్పాటు కోసం కోట్ల రూపాయలు కేటాయించి ఈ రామన్నగూడ ని సమగ్ర అభివద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నామని అన్నారు రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే శంకర్ నాయక్ గెలుపుకు మా గ్రామస్తులు ఏకతాటి పైకి వచ్చి కషి చేస్తామని గ్రామస్తులు తెలుపుతున్నారని అన్నారు ఎమ్మెల్యేను గెలిపించుకొని నే మంత్రిగా చూస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పాశం రమేష్ వార్డు సభ్యుడు శోభన్ బాబు మధుసూదన్ మాజీ ఉపసర్పంచ్ కనకం వీరయ్య మాజీ ఎంపీటీసీలు బ్రహ్మయ్య రాజమల్లు నాయకులు మైస అంజయ్య మల్యాల అశోక్ పల్లె యాకయ్య సాంబరాజు భీముడు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మహేందర్ రెడ్డి నియామకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా మహేందర్‌రెడ్డి నియమించినట్లు జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పిసిసి వైస్ ప్రెసిడెంట్ వేం.నరేం దర్ రెడ్డి కి, డాక్టర్ మురళి నాయక్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి ప్రత్యేక కృతెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా నియ మించినందుకు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు .

తొర్రూర్ మండల అధ్యక్షుడుగా పయ్యావుల నియామకం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు గా నియామక పత్రాన్ని మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కే అయ్యప్ప రెడ్డి గురువారం మహబూబాబాద్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవీణ్ గత ఐదు ఏళ్ళుగా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నానని అన్నారు. యువత సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల బాధ్యతలు అప్పచెప్పినందుకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ కొరకు నిరంతరం శ్రమిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు

అంగన్‌వాడీ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



అంగనవాడి టీచర్ల ఆయాల సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కార మార్గం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఇసాంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో గురువారం నాటికి 13వ రోజు చేరుకున్న సందర్భంగా నిరసన కార్యక్రమం తెలిపి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడినంక కూడా హక్కులు రాకపోవడం సరైనది కాదని అన్నారు అంగన్వాడీల సమస్యలను పరిష్కరించని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు చర్చలకు పిలవాలని ఆ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిర్రవెంకన్న. ఎల్లమ్మ సరస్వతీ పద్మ. విర లక్ష్మి. వెంకటలక్ష్మి వినోద జమాల్ బి. ఎల్లమ్మ సత్తెమ్మ రాజమ్మ రాజ్యలక్ష్మి ఎం కవిత డి కవిత జ్యోతి పద్మ తో పాటు వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా సాగర్



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలంలోని నైనాల గ్రామానికి చెందిన పెరుమాండ్ల సాగర్ ను ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షుడిగా ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఇన్చార్జి అక్షయ్ లార్క, రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బల్మూరు ఆదేశాల మేరకు నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో ఆయనకు మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నియామక పత్రాన్నిఅందజేశారు.ఽ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చురుకైన వ్యక్తిగా కొనసాగుతూ ఉన్నందున అతని గుర్తించి ఈ మండల ఎన్‌ఎస్‌ఐయు అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు నూతన అధ్యక్షుడు సాగర్ మాట్లాడుతూ నా నమ్మకం పై నాకు ఈ పదవి అప్పజెప్పిన యూత్. కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొరిక సాయి శంకర్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదెళ్ళ యాదవ రెడ్డి ఎన్ ఎస్ యు జిల్లా అధ్యక్షుడు రియాజ్ అన్సర్ నా నియమాకానికి సహకరించిన మండల జిల్లా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి కుమ్మరి కుంట్ల మౌనేందర్. గ్రామపార్టీ అధ్యక్షులు రత్నపురం యాకన్నా ఓ బి సి మండల అధ్యక్షులు ఓరిపెల్లి పూర్ణచంధర్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచంధర్ కిసాన్సె సెల్. మండల్ ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్జి జీల్లా సోషల్ మీడియా క్డోనేటర్ రాకేష్ యూత్ నాయకులు సతీష్ నైనాల గ్రామపార్టీ అధ్యక్షులు జాగిరి యకసాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షులుగా దిలీప్

నవతెలంగాణ-నరసింహులపేట



నర్సింహులపేట మండల ఎన్ ఎస్‌యూఐ మండల అధ్యక్షులుగా ఆవుల దిలీప్ కుమార్ నియామకమయ్యారు. ఈసందర్భంగా దిలీప్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి అప్పగించినందుకు పార్టీ కోసం , విద్యార్థుల కోసం కష్టపడి శ్రమిస్తానని, నాకు మరింత బాధ్యత పెరిగిందని అందరితో స్నేహభావంతో కలుపుకొని వెళ్తానని అన్నారు.నా నియామకానికి సహకరించిన ఎన్‌ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు బలమూరి వెంకట్, ఎన్‌ఎస్ యు ఐ.రాష్ట్ర ఇంచార్జ్ అక్షర్ లాకర్, మహబూబాబాద్ జిల్ల ఎన్‌ఎస్‌యూఐ ఐవర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్న రెడ్డి భరత్ చంద్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్, పీసీసీ సభ్యులు రాంచంద్రు నాయక్, నర్సింహులపేట మండల అధ్యక్షులు జినుకుల రమేష్, మరిపెడ బ్లాక్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులకు మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

రూ.12 లక్షలతో సిసి రోడ్ల పనులు ప్రారంభం



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

12 లక్షల రూపాయలతో మండలంలోని వెలికట్ట గ్రామ గౌడ సంఘం వారి కంట మహేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో సిసి ఫ్లోరింగ్ పనులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిధులు మంజూరు చేయగా, స్థానిక సర్పంచ్ పోసాని పుష్పలీల తో కలిసి, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తుల మల్లమ్మ గ్రామ పార్టీ అధ్యక్షులు దేవేందర్ రావు, మాజీ సర్పంచ్ దామోదర్ రావు, నాయకులు పోసాని రాములు, బత్తుల యాకయ్య కోమండ్ల లింగారావు, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ముఖ్తార్‌పాషా మూడవ వర్ధంతి సభలు

నవతెలంగాణ-బయ్యారం

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.కె.ముఖ్తార్ పాష 3 వ వర్ధంతి సభలు ఈ నెల 24 నుండి 30 వరకు గ్రామ గ్రామాన జరుపాలని పార్టీ ఏరియా కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మండలంలోని వినోబాబు నగర్, గౌరారం, బాలాజీపేట గ్రామాలలో పాష వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.డి.ఎల్.సి నాయకులు మేకల ఉప్పలయ్య పాల్గొని మాట్లాడుతూ..పాష ఎక్కడో మారుమూల గ్రామం గుండాలలో జన్మించి ఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగం చేసుకొనే అవకాశం ఉన్నా ఇల్లందు ప్రాంతంలో జరుగుతున్న ప్రజా ఉద్యమాలను చూసి విద్యార్థి దశలోనే పిడిఎస్.యు నాయకుడిగా విద్యార్థుల సమస్యల పై జరిగిన అనేక ఉధ్యమాలకు నాయకత్వం వహించారని పేర్కొన్నారు. పార్టిగానే కాకుండా కార్మిక వర్గ నాయకుడిగా అనేక రంగాలలో కార్మిక సంఘాలను నిర్మించి కార్మికుల హక్కులకోసం పోరాడిన కార్మిక హక్కుల నేత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ, ప్రజా సంఘాల మండల, గ్రామ నాయకులు దుస్సా వీరభద్రం, భట్టు మధుకర్, భూక్యా నాగేశ్వర రావు, మహేశ్, అశోక్, పుల్లయ్య, సంజీవ, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాకతో రైతు విలువ పెరిగింది: మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ-మరిపెడ





కర్షకుల కష్టాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖల మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తెలిపారు. గురువారం డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడలో తొర్రూరు , మరిపెడ వంద పడకల ఆసుపత్రుల శంకుస్థాపన మహోత్సవంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్. జిల్లా కలెక్టర్ శశాంకలతో కలిసి మంత్రి తన్నీరు హరీష్ రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ఒక్కొక్క 100 పడకల ఆసుపత్రి సుమారు రూ36 కోట్లతో నిర్మించనున్నామని ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు 40 మంది డాక్టర్లు రానున్నట్లు తెలియజేశారు. తమ ప్రభుత్వం రాకతో 3 వేల తండాలు గ్రామపంచాయతీలుగా మారాయన్నారు. 12 లక్షల 70 వేల మందికి కళ్యాణ లక్ష్మీ పథకం కింద 11 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. కాన్పుకు రూపాయి ఖర్చు లేకుండా కేసీఆర్ కిట్లు అందజేసి అదేవిధంగా సగౌరవంగా ఇంటికి సాగనంపామన్నారు. వరంగల్ జిల్లా కేంద్రంలో 1100 కోట్లతో హెల్త్ సిటీ ని 24 అంతస్తులతో 2వేల పడకలతో నిర్మిస్తున్నామని , తద్వారా కిడ్నీ లివర్ ట్రాన్స్ఫర్ చేయించుకోవచ్చని గుండె ఆపరేషన్ లో నిర్వహించుకోవచ్చన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు ఒకప్పుడు డోర్నకల్ మరిపెడలలో త్రాగునీటి కొరత అధికంగా ఉండేదని కాళేశ్వరం నీటితోనే వేతలు తీరాయి అన్నారు. ఈ ప్రాంత అభివద్ధికి బలగం సినిమాలో కట్టుబడి ఉన్నట్లుగా ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు తన వంతు బాధ్యత తీసుకుంటానని పదవులు శాశ్వతం కాదని మాట ఇస్తున్న అన్నారు.రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలతో జిల్లా అభివృద్ధి వేగవంతం అయింది అన్నారు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే తండాలకు వెలుగు వచ్చిందని 97 గ్రామ పంచాయతీలు తో గిరిజనులు రాజ్యమేలుతున్నారన్నారు 200 కోట్లతో ప్రతి తండాకు తారు రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఆరు శాతంగా ఉన్న ఉద్యోగ రిజర్వేషన్లను 10శాతం వరకు పెంచుకోగలిగామన్నారు ఒకప్పుడు త్రాగునీటితో అల్లాడిన ప్రజలు కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆ కొరత తీరిందని ఇంటింటికి త్రాగునీరు అందించామని తెలియజేశారు. జిల్లాలోని 40 శాతం గా ఉన్న ఎస్టీ జనాభా అభివద్ధిలో భాగంగా అదనంగా వేల ఇండ్లు మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. ఎస్సారెస్పీ చివరి వరకు నీరు అందించాల్సి ఉందని అందుకు సహకారం కావాలన్నారు. డోనకల్ శాసనసభ్యులు రెడ్యానాయక్ మాట్లాడుతూ కాలేశ్వరం నీటితో ఈ ప్రాంతం రైతాంగం రెండు పంటలు పండిస్తూ సుభిక్షంగా ఉన్నారని రెండు జాతీయ రహదారుల తో ఈ ప్రాంత అభివద్ధి శరవేగంగా ఉందన్నారు గ్రామాలన్నింటికీ రహదారులను నిర్మించి అభివద్ధి పరచామన్నారు. వ్యవసాయ పంపు చెట్లు 40 నుండి 50 వేల వరకు ఉన్నాయని, 24 గంటల ఉచిత విద్యుత్ తో రైతులు ఆనందంగా ఉన్నారన్నారు అదేవిధంగా మూడు నదులపై 40 చెక్ డ్యామ్ లను నిర్మించుకొని ఎత్తిపోత పథకాలను చేపట్టి అదనపు ఆయకట్టు కు నీరు అందిస్తున్నామని అన్నారు.

తెలంగాణ ప్రజలు బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలి

మోటార్లకు మీటర్లు పెడతామని రైతును ఇబ్బందులకు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. ఏ ముఖం పెట్టుకొని తెలంగాణలోని మహబూబ్ నగర్ కు మళ్లీ వస్తున్నారని ఆయన ప్రధానిని ప్రశ్నించారు. కర్షకుల కష్టాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారని తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ ఉపాధ్యక్షులు బండ ప్రకాష్ ఎమ్మెల్సీలు జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు తక్కెళ్ళపల్లి రవీందర్రావు ఎంపీ రాజ్యసభ వద్దిరాజు రవిచంద్ర మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మహబూబాబాద్ ఇల్లందు శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ హరిప్రియ, రాష్ట్ర టిఆర్ఎస్ సెక్రటరీ నూకల నరేష్ రెడ్డి ఆరోగ్యశ్రీ చైర్మన్ సుధాకర్ జిల్లా గ్రంధాలయ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మున్సిపల్ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

అంగన్‌వాడీలకు త్వరలో పీఆర్‌సీ పెంచుతాం



జేసీ ఆధ్వర్యంలో మంత్రికి వినతి

నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 18 రోజులుగా సమ్మె చేస్తున్న అంశంపై. ప్రభుత్వం స్పందించాలని కోరుతూ తెలంగాణ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు వినతి పత్రంని వినతి పత్రంలో కోరాగా మీకు త్వరలో పిఆర్సి పెంచుతామని మంత్రి తెలిపారు. గురువారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వంద పడకల హాస్పిటల్ శంకుస్థాపనకు వచ్చిన సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు అధికారుల అనుమతితో మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు. పాఠశాలలు తెరవాలని పిల్లలకు పౌష్టికాహారం అందించకుండా రోడ్లపై తిరుగుతున్నారని మంత్రి హరీష్ రావు అంగన్వాడీలపై అగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని జీతాలు తెలంగాణలో మేము మీకు ఇస్తున్నామని హరీష్ రావు అంగన్వాడీలతో అన్నారు. మనకంటే తమిళనాడు పాండిచ్చేరి రాష్ట్రాలలో ఎక్కువ ఇస్తున్నారని అంగన్వాడీలు సమాధానం చెప్పడంతో వారు ఇచ్చిన వినతి పత్రంపై సమాధానం మంత్రి సమాధానం చెప్పకుండాదాటివేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి స్నేహ బిందు, గౌరవ అధ్యక్షురాలు తిరుపతమ్మ, గౌరవ సలహాదారులు సరోజ, జిల్లా నాయకురాలు స్వరూప, మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, జిల్లా కమిటీ నాయకురాలు రాములక్క ,లలిత, మంజుల, శైలజ ,తదితరులు ఉన్నారు.

మంత్రి సత్యవతి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-గార్ల

నేడు మండల పరిధిలోని రాంపురం గ్రామ సమీపంలో ఉన్న పాఖాల చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి మాళోత్ కవితా, రాజ్య సభ సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నట్లు ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ తెలిపారు.మండల కేంద్రం లోని ఎంపిటీసి శీలం శెట్టి రమేష్ నివాస గృహంలో గురువారం ఏర్పాటు చేసిన బిఆర్ ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కోన్ని కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పాకాల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి శంకుస్థాపనతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బిటి రోడ్లు నిర్మాణం, సిసి రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.అభివద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిధులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కో-అప్షన్ సభ్యులు ఎండి ఖదీర్, అ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్,నాయకులు పానుగంటి రాధాకష్ణ, యం.సైదయ్య,బి.మురళీ,ఉత్తరయ్య,మహావీర్ జైన్,పి.లింగయ్య, భాస్కర రావు,సురేష్,గణేష్, రావూజీ, వి.వెంకటేశ్వర్లు, వి.కిరణ్ తదితరులు ఉన్నారు.

కేసీఆర్ పథకాలే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష

రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సుధాకర్ రావు

కాంగ్రెస్ నుండి బీఆర్‌ఎస్ లోకి చేరికలు

నవతెలంగాణ-పెద్దవంగర



తెలంగాణలో అమలు అవుతున్న కేసీఆర్ సంక్షేమ పథకాలే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారు. వీరికి సుధాకర్ రావు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలు దేశంలో ఎక్కడా లేవని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రజలు మద్దతు పలకాలని కోరారు. కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దని, రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి ఎర్రబెల్లి గోపాల్ రావు, ఎఫ్ఎసీఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, గ్రామ రైతు కోఆర్డినేటర్ తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు కేశబోయిన కుమారస్వామి, బోనగిరి లింగమూర్తి, గంట్లకుంట సర్పంచ్ చింతల భాస్కర్ రావు, పాల కేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య, ముత్తినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలని రాస్తారోకో



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాలజీపేట గ్రామ పంచాయితీలో దళిత బంధు ఎంపిక పారదర్శకంగా జరగలేదని గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో బాలజీపేట దళిత బంధు రాని దళితులు రాస్తారోకో నిర్వహించగా వారికి మండల కాంగ్రెస్ పార్టీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని బాలజీపేటలో దళిత కుటుంబాలు 40 ఉండగా 4 కుటుంబాలకు అది అధికార పార్టీ అనుకూలంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన కుటుంబాలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు కమీషన్లు తీసుకొని దళిత బంధు ఇచ్చారని పారదర్శికంగా, నిశపక్షపాతంగా, అధికారుల చేత సర్వే చేసి అత్యంత వెనుకబడిన దళితులకు ఇవ్వాల్సిన దళిత బంధు వారి అనుకూలంగా ఇవ్వడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలజీపేట గ్రామ శాఖ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు తోకల వెంకన్న, సహదేవ్, రామ్మూర్తి, కిషన్, మహేష్, దళితులు బైగల్ల రాములు, బైగల్ల సురేష్, వీరన్న, కొమ్ము ప్రతాప్, రామారావ్, బైగల్ల నాగమ్మ, సహదేవుడు, ఎల్లమ్మ ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం: జడ్పీ చైర్మన్ బిందునాయక్



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రము నుండి కొటగడ్డ గ్రామానికీ మంజూరు అయిన బిటి రోడ్డుకు గతంలో విడుదల చేసిన నిధులకు అదనంగా సుమారు రూ. 2.35 కోట్లు గిరిజన అభివృద్ధి శాఖ నిధులు మంజూరు చేస్తూ జీఓ జారీ చేసినందున సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోటగడ్డ గ్రామస్థులతో కలసి ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు రాష్ట్ర గిరిజన అభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతీ రాథోడ్ చిత్ర పటానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు నాయక్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...తనను బయ్యారం జెడ్పిటీసీగా గెలిపించినందుకు కేసిఆర్ దయతో చిన్న వయస్సు లోనే తనను జెడ్పీ చైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చారని వారి సహకారం మరియు తన చిన్నమ్మ అయిన సత్యవతీ రాథోడ్ గిరిజన శాఖా మంత్రిగా ఉన్నందున ఈ ప్రాంత సమస్యల పై దష్టి పెట్టి సుమారు 100 కోట్ల రూపాయల నిధులతో బయ్యారం మండలంలో సీసీ రోడ్లు, బిటి రోడ్లు మంజూరు చేయించామని ప్రతి గ్రామంలో లింకు రోడ్లు, కనెక్టివిటీ రోడ్లు ఏర్పాటు చేశామని మండల కేంద్రము, జిల్లా కేంద్రాలలో రోడ్డు కనెక్టివిటీ పెరిగిందని గత 75 సంవత్సరాలలో ఏ ప్రభుత్వంలోనూ, ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ మండలంలో ఎప్పుడూ జరగని అభివద్ధి మన తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసుకోగలిగామని అందుకు సీఎం కేసిఆర్, మంత్రి సత్యవతీ రాథోడ్ కు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాంతంలో కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా మంత్రి దష్టికి తీసుకెళ్లి పరిష్కరించకుందామని గ్రామస్థులు అందరూ సీఎం కేసిఆర్ ను బలపరచి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇర్సులాపురం ఎంపిటిసి ఏనుగుల అన్నపూర్ణ, రాకేష్, నాయకులు భూతం వెంకన్న, నల్లబెల్లి శ్రీనివాస్, కారం చంద్రయ్య, సూర్ణపాక సీతారాములు, తెల్లం సీతారాములు, వెంకన్న, బానోత్ మంత్రియ, గ్రామస్థులు పాల్గొన్నారు.

గూడూర్‌టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాసమల్ల యాకయ్య

నవతెలంగాణ-గూడూరు

గూడూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రాసి మల్లయ్యలు నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామీలు నియామక పత్రం అందజేశారు గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం నియామకం జరిగింది గూడూరు టౌన్ అధ్యక్షునిగా రాసమల్ల యాకయ్య, ఉపాధ్యక్షులుగా మండల ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా దోమ ఉపేందర్ కార్యదర్శిగా సూర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా తోగరు ఎల్లయ్య, కోశాధికారిగా పంజరబోయిన శ్రీను, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నారు ఈ కమిటీ ఎన్నికలో , రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ చంటి స్వామి, తాజా మాజీ టౌన్ అధ్యక్షుడు రసూల్, గూడూరు ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్, మండల సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకన్న, జోగులు, రాస మల్ల రాములు, గూడూరు వార్డు సభ్యులు వాంకుడోతు కొమ్మాలు, యాదగిరి, ఎలమందల శ్రీను, నాగేల్లి వీరస్వామి తంగెళ్లపెల్లి కష్ణ, సూర గంగయ్య , సతీష్, షాజహాన్ ఎండి ఆషీద్ ,మరియు గ్రామ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. గురువారం తహసిల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే సమ్మెను ఉధతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమ్మె శిబిరంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, పోతుగంటి మల్లయ్య తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు వేముల రుజన్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ, సుజాత, కవిత, మమత తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన నిర్వహణ ను అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వ వద్దు

నవతెలంగాణ-గార్ల:

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను అక్షయపాత్రలాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే అలోచన ను విరమించు కోవాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు.తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) అధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మె లో భాగంగా మొదటి రోజు స్థానిక విద్య వనరుల కార్యాలయం ముందు గురువారం అందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఎరియర్స్ తో సహా చెల్లించాలని,పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.వంట చేస్తున్న కార్మికుల కు గుర్తింపు కార్డులు ఇచ్చి, వంట షెడ్లు,వంట పాత్రలు తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రమాద భీమా, పి ఎఫ్, ఈఎస్ ఐ సౌకర్యం కల్పించాలని,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరవధిక సమ్మెలో యూనియస్ నాయకులు, కార్మికులు గోపగాని మల్లేశ్వరి, నారగోని రేణుక, అలివేలు, డి.రమా, ఎస్.పద్మ, ముత్తమ్మ కలమ్మ ,విమల, భారతమ్మ, సావిత్రమ్మ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా సెక్రెటరీగా ఎండీగయాఖాన్



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మైనార్టీ సెక్రెటరీగా మహాదేవపూర్ గ్రామానికి చెందిన ఎండీ గయాఖాన్‌ను గురువారం ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ళ శ్రీనుబాబు అబ్దుల్ ఫజల్ ఆదేశాల మేరకు నియమిం చారు. అనంతరం గయాజ్ ఖాన్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం, శ్రీధర్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించ డమే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. తనకు బాధ్యతలు అప్పగించిన వారికి, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా మీలాదున్ నబీ వేడుకలు



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని జమా మజీద్ ఆధ్వర్యంలో మిలాద్ ఉన్ నబి పర్వదినం సందర్భంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడు కలను గురువారం ముస్లీం సోదరులు ఘనం గా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంచి జామియా మజీద్‌లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. గురువారం ఉదయం జెండాలను చేత బూని శాంతి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జమా జమీద్ అధ్యక్షుడు వలిబాబా, హిమామ్ సాబ్, హరీష్, రెహమ్మాన్, అహ్మద్‌పాషా, రియాజ్, ఖాజా, అజహర్, సోహెల్, నజీర్, అజహర్ పాల్గొన్నారు.

ములుగు జిల్లా రూపు రేఖలు మారనున్నాయి : మంత్రి హరీష్‌రావు

నవతెలంగాణ - ములుగు

స్వరాష్ట్రంలో ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్ ,ఎస్పీ భవనం, వైద్య కళాశాలతో రూపు రేఖలు మారనున్నాయని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్ రావుతో కలిసి ములుగు జిల్లాలో ఆయన పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో కుసుమ జగదీష్‌తో కలిసి అనేక పోరాటాలలో పాల్గొన్నారని, ములుగు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. జగదీష్ వైద్య కళాశాల శంకుస్థాపన సమయంలో ఉంటే సంతోషించే వారని తెలిపారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ.. ములుగు ప్రత్యేక జిల్లా సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారని, మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకొని మల్లంపల్లి మండల ఏర్పాటు చేసీ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేర్చారని అన్నారు. పోడు భూములు గిరిజన ఇతరులకు రాకుండా గత ప్రభుత్వాలు చట్టాలు తీసుకొని వచ్చిందని తెలిపారు. గిరిజనుల చిరకాల ఆకాంక్ష తండాలు, గూడెలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేశామని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతరను అద్భుతంగా నిర్వహిస్తు న్నామని అన్నారు. రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు సాధించడంలో సీఎం కేసీఆర్ చొరవ ఉందని అన్నారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాలో వైద్య కళాశాల సీఎం కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు గతంలో విద్యుత్ సౌకర్యం ఉండేది కాదని, రూ.350 కోట్లు ఖర్చు చేసి ప్రతి గిరిజన గ్రామానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేశామని అన్నారు. గిరిజనులకు రిజర్వేషన్ పెంచామని అన్నారు. ములుగు ప్రాంతానికి రామప్ప బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పాకాల చెరువు లక్నవరం ద్వారా దేవాదాల నుంచి అవసరమైతే అదనపు పైప్ లైన్లు వేసి సాగునీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసు కుంటామని అన్నారు. మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సదుపాయాలు పెరిగాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వనప్పటికీ సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాలో నూతన వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. గర్భిణుల కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. జెడ్పీ చైర్‌పర్సన బడె నాగజ్యోతి మాట్లాడుతూ.. మల్లంపల్లి మండల ఏర్పాటుకు సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పిస్తున్నామని, ములుగు పట్టణ అభివద్ధికి రూ.56 కోట్లు ఖర్చు చేసి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ములుగు ప్రాంతంలో ఇటీవల వచ్చిన వరదల కారణంగా అనేక ఇల్లు దెబ్బ తిన్నాయని, ములుగు ప్రాంతానికి అదనంగా 2000 గృహలక్ష్మి కింద అందించాలని, ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ధనసరి సీతక్క మాట్లాడుతూ మల్లంపల్లి మండలానికి జగదీష్ పేరు పెట్టాలని, ములుగు ప్రాంతానికి గోదావరి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ పోడు పట్టాల పంపిణీ చేపట్టాలని కోరారు. అనంతరం గృహలక్ష్మి, దళితబంధు లబ్ధిదా రులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటీడీఏ పీఓ అంకిత్, ఎస్పీ గౌస్ ఆలం,మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాంనాయక్, వాటర్ కార్పొరేషన్ చైర్మన్ వి ప్రకాష్, శాసనమండలి సభ్యులు తాత మధుసుధన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద నాయక్, రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లబుచ్చయ్య, టీఎస్ రెడ్కో చైర్మన్ వై సతీష్ రెడ్డి, రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, ఓడిసిఎంఎస్ వైస్ ఛైర్మెన్ సమ్మరవు, ఎంపీపీలు గంగ్రకోట శ్రీదేవి, శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ హరిబాబు, అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు డీఎస్ వెంకన్న, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.





వరద బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని,పూర్తిగా ఇల్లు దెబ్బతిన్న వారికి త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మిస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి భూపాలపల్లి మండలం మొరంచపల్లి వరద బాధితులకు ఒక్కో కుటుంబానికి రూ.15 వేల చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరదలతో నష్టపోయిన కుటుంబాలకు సీఎస్ఆర్, ఇతర ఎన్జీఓలతో మాట్లాడి వరద బాధితులను ఆదుకునేందుకు నిధులను సేకరించి పంపిణీ చేశామన్నారు. పశువులు చనిపోయిన రైతులకు త్వరలోనే కొనుగోలు చేసి అప్పగిస్తామని అన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... మోరంచపల్లిలో జరిగిన విపత్తు బాధాకరమని, నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం తరపున వచ్చే ఆర్థిక సహాయం కాకుండా జీఎంఆర్ ట్రస్ట్ నుండి కొంత పరిహారం అందించామని అన్నారు. వరదల్లో కొట్టుకుపోయి మరణించిన వారికి ప్రభుత్వం తరుపున రూ.5 లక్షలు త్వరలో ఇప్పించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లకిడే కమల బాయి, జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ, ఆర్‌డిఓ రమాదేవి, తహసీల్దార్ శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది మీడియా....

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచేది పత్రికా మీడియా అని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి. కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం గణపురం తహసీల్దార్ కార్యాలయంలో భూపాలపల్లి, రేగొండ మండలాల జర్నలిస్టులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో మీడియా ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఇండ్లు రాని వారు అధైర్య పడొద్దని, రావాల్సిన వారికి కూడా పట్టాలు అందిస్తామన్నారు. కరోన లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వార్తలు రాసి ముఖ్య పాత్ర పోషించారని, వారి సేవలు మరవలేని అన్నారు. ఆర్డీవో రమాదేవి, తహసీల్దార్ సతీష్‌కుమార్, ఆర్ ఐ దేవేందర్, రహీముద్దీన్ పాష, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, గ్రంథాలయ చైర్మన్ రమేష్, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీలు మోటాపోతుల శివశంకర్ గౌడ్, మంద అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెరా కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భగత్‌సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ కోరారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ... భారతదేశం స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోని ఉరికొయ్యను ముద్దాడిన విప్లవ వీర కిశోరం భగత్ సింగ్ అని అన్నారు. బిటిష్ వారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన భగత్‌సింగ్ స్ఫూర్తితో ఆయన ఆశయాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు, ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ కమిటీ సభ్యులు అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్, స్వామి సాయికుమార్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సింహ గర్జన విజయవంతం చేయాలి : ఆకుల సుభాష్

నవతెలంగాణ-గణపురం

అక్టోబర్ 1న పరకాలలో జరిగే ముదిరాజ్ సింహ గర్జన సభను విజయ వంతం చేయాలని ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ గ్రామ పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణం లో ముదిరాజ్ జిల్లా మెపా ఉపాధ్యక్షులు అల్లం స్వామి అధ్యక్షతన ముదిరాజ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముదిరాజ్ సింహ గర్జన సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షలకు పైగా జనాభా కలిగి ఉన్న ముదిరాజ్‌లను జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో ప్రతి రాజకీయ పార్టీ ఎమ్మెల్యే ఎంపీ స్థానాలను కేటాయించాలన్నారు. ముదిరాజుల కులం బి సి డి నుండి బీసీఏ కు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు ముదిరాజ్ మహాసభ యూత్ అధ్యక్షులు అట్టెం రమేష్. మెపా ప్రధాన కార్యదర్శి కౌటం రమేష్, కోశాధికారి జోడు ఈశ్వర్ మత్స్య శాఖ సోసైటీ చైర్మన్ మునిగాల రమేష్, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి జోడు ప్రదీప్ ముదిరాజ్, అల్లం రవి, కుల పెద్దమనిషి బండి తిరుపతి, పిట్టల మొగిలి ముదిరాజ్, మహాసభ మండల యూత్ అధ్యక్షుడు విభాగం పెండ్యాల వెంకటేష్, కొత్తూరీ మహేష్, గోల్డ్ బాలకష్ణ తదితర పాల్గొన్నారు

సంక్షేమం అంటే ఒక్కరే బాగుపడటం కాదు

- ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

నవతెలంగాణ -ములుగు



సంక్షేమం అంటే ఒక్క కుటుంబం, ఒక్కరూ బాగు పడటం కాదని ప్రతి పేదవారి నైతిక అభివృద్దే దేశ, రాష్ట్ర అభివృద్ధి అని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ ధనసరి సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల శంకుస్థాపన, గృహలక్ష్మి, దళితబంధు పంపిణీ కార్యక్రమం గురువారం చేపట్టారు. ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడుతూ... బీసీ,మైనార్టీ,దళిత బంధు, గృహలక్ష్మి ఎంపికలో అర్హులైన వారికి అన్యాయం జరిగిందని అన్నారు. గిరిజనులకు గిరిజనేతరులకు హక్కు పత్రాలు కొంత మందికి ఇచ్చి చేతులు దులుపుకోవడం సబబు కాదని అన్నారు. ములుగు ప్రాంతం నుండి నీళ్ళు, ఇసుక తరలిస్తూ స్థానికులకు చుక్క నీరు ఇవ్వరన్నారు. ఇటీవల వరదలకు నష్టపోయిన పేదలకు న్యాయం చేయకుండా బీఆర్ఎస్‌కు చెందిన వారికే ప్రాధాన్యత ఇవ్వడం సరికాదన్నారు. దళితబంధు ఎంపికలోనూ రాజకీయ కుట్ర ఉందని, ములుగు నియోజకవర్గంలో దళితులందరికి దళిత బందు ఇవ్వాలని కోరారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ కేటా యించారని, ఇప్పటికీ 10 యేండ్లు అవుతుందని ఎందుకు పనులు, తరగతులు ప్రారంభించడం లేదో చెప్పాలన్నారు. అంగాన్‌వాడీ ఉద్యోగులు ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలు, దీక్షలు ధర్నాలు రాస్తారోకోలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. వినతి పత్రాలు ఇవ్వకుండా అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బం ధించారని మండిపడ్డారు. హక్కులను కాలారస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కాలగర్భంలో కలపడం ఖాయమని అన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామిక

వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ములుగు పర్యటన నేపథ్యంలో అంగన్వాడి, ఆశ వర్కర్లను మధ్యాహ్న భోజన కార్మికులను, దొడ్ల గ్రామ మహిళలు తమ వినతులు ఇవ్వడానికి వస్తున్న క్రమంలో అక్రమ అరెస్టులు చేసి భయబ్రాంతులకు గురిచేయడం అప్రజాస్వామికమని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. అరెస్టులను నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని గురువారం ముట్టడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అంక్రమ అరెస్టులు తగవన్నారు. హరీష్ రావు వస్తె ములుగు ప్రాంత ప్రజలు పోలీస్ స్టేషన్‌లో ఉండాలా అని అన్నారు. ఇక వచ్చేది తమ ప్రభుత్వమేనని ములుగు జిల్లా లో పని చేస్తున్న అధికారులు ప్రజల కోసం పని చేయాలన్నారు. ఎన్ని నిర్బంధాలు కేసులు పెట్టిన తాము తగ్గమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టిపిసిసి సభ్యులు మల్లాడి రాం రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి ,సీపీఐ(ఎం), సీపీఐ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు బాధాకరం

ములుగు జిల్లాలో మంత్రి హరీష్ రావు పర్యటన నేపథ్యంలో తమ వినతులు ఇవ్వడానికి వచ్చిన ఏటూరు నాగారం మండలం కొండాయి, దొడ్ల గ్రామానికి చెందిన మహిళలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకు పోవడం బాధాకరమని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. వారిని అరెస్ట్ చేసిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సీతక్క పోలిస్ స్టేషన్‌కు వెళ్లి దొడ్ల గ్రామ మహిళలను, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్‌ను పరామర్శించి అరెస్ట్‌కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజు అన్నారు..

నాయకులు ముందస్తు అరెస్ట్, విడుదల

తాడ్వాయి : ములుగు జిల్లాలో మంత్రి హరీష్ రావు పర్యటన నేపథ్యంలో తాడ్వాయి మండలం లో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చేర్ప రవీందర్ ని, ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకులు లచుపటేల్ లను తాడ్వాయి పోలీస్‌లు ముందస్తు అరెస్ట్ చేసి, స్వంత పూచి కత్తుపై వదిలిపెట్టారు. అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు.





ఉత్తములకు ప్రశంసా పత్రాలు

- కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందజేత

నవతెలంగాణ- తాడ్వాయి

ఇటీవల కురిసిన వర్షాలతో వచ్చిన వరదలకు ఉత్తమ సేవలందించిన కొడిశల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎం ఊకే అనురాధ కు, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్స్ విజయనిర్మల లకు, సక్రమంగా విధులు నిర్వహిస్తూ సమయపాలన పాటించి ఎందరో రోగులకు ఉత్తమ సేవలు అందించినందుకు, మరియు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 100% (కాన్పులు) డెలివరీలు అయ్యే విధంగా కషి చేసినందుకు గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ జిల్లా ఇలా త్రిపాఠి, జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య ల చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. అనురాధ లింగాల, కొడిశల ఆదివాసి గ్రామాల్లో వరదల సమయంలో గర్భిణీలకు బాలింతలకు ఎనలేని సేవలందించారు. ప్రభుత్వం గుర్తించి కలెక్టర్ చేతుల మీదుగా అందించినందుకు కొడిశల, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య బందాలు, వివిధ ఉద్యోగ సంఘాలు, ఆదివాసి సంఘాలు,తుడుందెబ్బ సంఘాలు ప్రశంసించాయి. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ పిఓ అంకిత్, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడప సంతోష్ మాట్లా డుతూ నేటి యువ తరానికి ఆదర్శం భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్ జీవిత చరిత్రను ప్రతి విద్యార్థికి తెలిసేలా భగత్ సింగ్ పాఠాలు బోధిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల లీడర్లు జారిన, శ్రీలత, ప్రేమలత, యశోద తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : ఐద్వా

నవతెలంగాణ-గోవిందరావుపేట



మంత్రి హరీష్ రావు రాక సందర్భంగా అంగన్వాడీల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని అఖిలభారత ప్రజాస్వామిక మహిళా సంఘం ములుగు జిల్లా ఐద్వా కార్యదర్శి కారం రజిత అన్నారు. గురువారం మండలంలోని పసర గ్రామంలో జరిగిన అఖిల భారత ప్రజాస్వామిక మహిళా సంఘం మండల కమిటీ సమావేశంలో ముఖ్యఅతిథిగా రజిత హాజరై మాట్లాడారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లు ,మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. అనునిత్యం వారు ఎదుర్కొంటున్న ఉద్యోగపరమైన సమస్యలను పరిష్కరించమని ప్రజాస్వామ్యయుతంగా సమ్మె చేస్తున్న అర్ధరాత్రి అరెస్టు చేయడం తగదన్నారు. సమ్మె రెండవ రోజే అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి వారి స్థానంలో తాత్కాలిక సభ్యులతో కేంద్రాలు నడిపించడమే కాకుండా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణ మన్నారు. భవిష్యత్తులో అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఐద్వా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఐద్వా మండల కార్యదర్శి జిమ్మ జ్యోతి, కందుల రాజేశ్వరి, మంచాల కవిత, మచ్చ సువర్ణ, పల్లపు సీత, సంకినేనీ రాజేశ్వరి, భత్తుల స్వరూప తదితర మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్స్ ఆశ కార్యకర్తల అరెస్టు విడుదల

మంత్రి పర్యటన సందర్భంగా ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా పసర పోలీసులు గురువారం పలువురు అంగన్వాడీ టీచర్లను ఆశ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. 12 మంది వరకు ఆశ మరియు అంగన్వాడి టీచర్స్‌ను అదుపులోకి తీసుకొని మధ్యాహ్నం తర్వాత విడుదల చేసినట్లు పస్రా పోలీసులు తెలిపారు. అంగన్వాడీలు, ఆశాలను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యాన్ని చేతిలోకి తీసుకోవడమేనని ఇది మరి దుర్మార్గం చర్య అని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాస్వామిక వాదులు, విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. పోలీసులు, ప్రభుత్వం అణిచివేతతో ఉద్యమాలు సమసిపోవని, మరింత పెరుగుతాయని వ్యాఖ్యానించారు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

నవతెలంగాణ -తాడ్వాయి

అంగన్‌వాడీల అరెస్టు అప్రజాస్వామిక చర్య అని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయు) మండల అధ్యక్షురాలు జమున రాణి, జిల్లా కమిటీ సభ్యులు బొద్దూలూరి సరిత లు గురువారం ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల (తమ) సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె నిర్వహిస్తున్న అంగన్వాడీ ఉద్యోగులను ఎక్కడికక్కడే అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యకమని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు మహిళలని చూడకుండా అర్ధరాత్రి పోలీస్ స్టేషన్కు తీసుకొచ్చి అరెస్టు చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. 18 రోజులుగా సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం దురదష్టకరమని ధ్వజమెత్తారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, అంగన్వాడి సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమ, నిర్మల, శ్రీకల, వెంకటలక్ష్మి, పదిమంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం

- ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రానికి మంత్రి హరీష్‌రావు రాక సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా ఆశా అంగన్వాడీ, మధ్యాహ్నం భోజన కార్మికులను ఎక్కడి కక్కడ జిల్లా మొత్తం అన్ని మండలాల్లో అక్రమంగా అరెస్ట్‌లు చేయడం అప్రజాస్వామ్యం అని ఆశా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ ఆరోపించారు. ములుగులో ఆశాల సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికిగుండెబోయిన రవిగౌడ్ ఆధ్వర్యంలో పోయే క్రమంలో మిషన్ భగీరథ ఆఫీస్ ముందు ఆశా లతో పాటు గుండెబోయిన రవిగౌడ్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారు. డీసీఎం, ఇతర వాహనాలలో వారిని బలవంతగా ఎక్కించి స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ఆశాలకు తక్షణమే పనిని బట్టి పారితోషికాలు పద్ధతిని రద్దు చేసి రూ.18000వేలు ఫిక్స్ వేతనం ఇవ్వాలన్నారు. ఆశాలతో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్య లు పరిష్కరించాలని అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు.

ప్రభుత్వ పతనానికి నాంది : ముత్యాలు

నవతెలంగాణ-మంగపేట

హక్కుల సాధనకు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం ప్రభుత్వ పతనానికి నాంది పలకడమేనని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎల్పొ ముత్యాలు అన్నారు. గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లు తమకు కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ మండల కేంద్రంలో మూడు రోజులుగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో మంత్రి హరీష్‌రావు బారీ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న సుమారు 50మంది ఆశ వర్కర్లను వారికి మద్దతు తెలుపుతున్న సిపిఎం జిల్లా నాయకుడు ముత్యాలును పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముత్యాలు మాట్లాడుతూ కోట్లాది సాధించుకున్న తెలంగాణలో బ్రతుకులు బంగారమవుతాయనుకుంటే ఎండమావిల తయారయ్యని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో న్యాయమైన హక్కుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు, నిరసన వ్యక్తం చేసే హక్కు కూడా లేదా అని ప్రశ్నిం చారు. ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను తీర్చాల్సిన ప్రభుత్వం ఇలా అక్రమంగా అరెస్ట్ చేయడం తగద న్నారు. అప్రజాస్వామిక విధానాలను అవలంభిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మడే శ్రావ్య, భోగం సుశీల, కొమరం రాణి,చింత నాగమణి, బండపల్లి వసంత, వజ్ర, చింత నాగమణి,స్వరూప, కష్ణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఆశాల వినూత్న నిరసనలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం కేంద్రంలో ఆశ వర్కర్ల సమ్మెలో భాగంగా గురువారం 4వరోజున చెవులో పువ్వు కార్యక్రమంతో నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆడవ సంతోష్, ఆశ వర్కర్ల యూనియన్ మండలం అధ్యక్షకార్యదర్శులు శైలజ, దేవాంద్ర మాట్లాడుతూ రాష్ట వ్యాప్తంగా ఆశ వర్కర్ల సమ్మెలు జరుగుతున్నాయని, కొన్ని నెలల నుంచి ఆశ వర్కర్లు తమ డిమాండ్స్‌ని పరిష్కరించాలని అనేక రకాలుగా పోరాటాలు చేసారన్నారు. కలెక్టర్ ఆఫీస్ ముట్టడి, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి, తాసిల్దార్ కార్యాలయం ముట్టడి ఇలా అనేక కార్యక్రమాలు చేసినప్పటికి ఫలితం లేదన్నారు. అందుకే నిరవధిక సమ్మెలో కూర్చున్నట్లు చెప్పారు. సమ్మె జరిగే అన్ని రోజులలో ఏదో ఒక రకంగా నిరసనలు తెలుపుతా మని అన్నారు. న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం పట్టించుకొనే వరకు, నిరసలను కొనసాగుతాయన్నారు. ఆశ వర్కర్ల పీహెచ్‌సీ లీడర్లు జారిన, శ్రీలత, ప్రేమలత, యశోద ఆశ వర్కర్లు ఈ. శైలజ, రుద్ర, మాదివి, సుశీల, నిర్మల, సరస్వతి, స్వప్న, రాధిక,మల్లేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : ఆశ కార్యకర్తల సమస్య లను ప్రభుత్వం పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యం లో మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీల్దార్ కార్యాల యం ముందు చేపట్టి నిరవధిక సమ్మె గురువారం నాలుగోవ రోజు కొనసాగింది. చెవిలో పూలు పెట్టుకొని వినూత్న నిరవధిక సమ్మె చేపట్టారు. సమ్మెకు కాంగ్రెస్ నాయకుడు, వార్డు సభ్యుడు బండి స్వామి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. అనేక సేవలు ప్రజలకు, ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి పథకంలో సేవలందిస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం సెప్టెంబర్ 29, 2023 www.navatelangana.com

ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని, అప్పటి వరకు బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపుడి భాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెవెన్యూ డివిజన్, ఆర్టీసీ బస్సు డిపో స్థాపన కోసం బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు జాడి రామారాజు నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మద్దతు పలికి మాట్లాడారు. ఏటూరునాగారం చుట్టూ ఎన్నో గ్రామాలున్నాయని, వాటిని కలుపుకొని బస్సు డిపో ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రెవెన్యూ డివిజన్‌కు కావాల్సిన జనాభా కూడా ఆరు మండలాల్లో ఉందని, ప్రాంతం మరింత అభివద్ధి చెందే ప్రాంతం అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలారం గుట్టపై వెలసిన 'విగ్రహాలు'

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం మైలారం గ్రామ మల్లన్న గుట్టపై రేణుక ఎల్లమ్మ తల్లి. లక్ష్మీనరసింహస్వామి విగ్రహాలు బయటపడ్డాయి. మల్లన్న గుట్టపై భూపాలపల్లి. రేగొండ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించారు. ఆ భూమిని తహసిల్దార్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో చదను చేశారు. ఈ క్రమంలో గురువారం ఉదయం రేణుక ఎల్లమ్మ తల్లి, లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలు రాత్రికి రాత్రే వెలవడంతో పెద్ద ఎత్తున గ్రామస్తులు తరలి వచ్చి పూజలు చేశారు.

ఒకే కుటుంబం పదిసార్లు పోటీ చేయడం విడ్డూరం...



- పవర్ ప్లాంట్‌ను చెల్పూర్‌కు తరలించి అన్యాయం చేసిండ్లు
- ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ -మహాముత్తారం

ఒకే కుటుంబానికి పదిసార్లు ఓటేస్తారా.. ఇది ప్రజాస్వామ్య దేశం కాదా.. రాజులు పరిపాలించినట్లుగా ఈ నియోజకవర్గంలో ఒకే కుటుంబం పదిసార్లు పోటీ చేయడం విడ్డూరంగా ఉందని పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ , మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా నాలుగవ రోజు మహాముత్తారం మండలంలో యామన్‌పల్లి, మహాముత్తారం, కొనంపేట, మినజీపేట, నర్సింగాపూర్, బోర్లగూడెం, పెగడపల్లి మీదుగా కనుకునూర్‌కు భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన పాదయాత్ర కొనసాగించారు. కాగా యామన్ పల్లి, మహా ముత్తారం గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం యామన్ పల్లి, మహాముత్తారం ప్రధాన చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలు మీరేసే ఓట్లతో స్పీకర్ గా, మంత్రిగా, ప్రభుత్వ విప్‌గా, ఎమ్మెల్యేలుగా కొనసాగుతూనే ఉన్నారని, వారి కుటుంబం మంథని నియోజకవర్గ ప్రజలకి చేసిందేమీ లేదని అన్నారు. కొన్ని మండలాల గ్రామాలు చీకట్లోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయని అన్నారు. 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి గెలిపిస్తే ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదని విమర్శించారు. కాటారం మండలానికి జెన్‌కో పవర్ ప్లాంట్ మంజూరైతే నాడు మంత్రిగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే ఆ ప్లాంట్‌ను చెల్పూర్‌కు తరలించి ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపించారు. కాటారం మండలంలో వందలాది ఎకరాల భూములు ఉన్నా



ఇక్కడ ప్లాంట్ పెడితే తనకు నష్టమేనని బావించి చెల్పూర్‌లో ఏర్పాటు చేయించారని అన్నారు. చెల్పూర్‌లో పవర్ ప్లాంట్ పెడితే ఇక్కడి నుంచే నీళ్ల వెళ్తున్నాయని, ఈ ప్రాంత అభివద్ధి గురించి నాడు ఆలోచన చేసి ఉంటే ఇక్కడి వందలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించేవి కావా అని అన్నారు. బెల్లంపల్లికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు విదేశాలకు వెళ్లి సంపాదించుకుని, సొంతూరిపై మమకారంతో ఉద్యోగాలు వదిలి యువతకు ఉపాధి కల్పించేలా కంప్యూటర్ ఇన్‌స్టూట్‌ను ఏర్పాటు చేశారన్నారు. సుమారు 200మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే కుటుంబం కూడా ఎందుకు ఆలోచన చేయడం లేదని ప్రశ్నించారు. మన ఓట్లతో అధికారం, పదవులు పొంది అమెరికాకు పోయి ఆస్తులు కూడబెట్టుకున్నారని దుయ్యబట్టారు. ఏనాడైనా మంథని ప్రజలకు ఏదైనా సాయం చేశారో ఆలోచన చేయాలన్నారు. కేవలం ఎన్నికల సమయంలోఓట్ల కోసం మాత్రం మనం కావాలే కానీ మన ఆకలి, కష్టాలు వాళ్లకు అవసరం లేదన్నారు. గత ఎన్నికల్లో నాకు గెలిపించుకోలేకపోయినా మండల ప్రజలపై చిన్నచూపు చూడలేదని అన్నారు. ప్రభుత్వ పథకాలు ఆగిపోలేదని, తన సేవలను ఆపలేదన్నారు. 15ఏండ్లుగా కాంగ్రెస్ నాయకులు తనను హింసకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి విషయంపై మహాముత్తారం ప్రజలు చర్చించాలని, తద్వారా నియోజకవర్గ ప్రజల భవిష్యత్ ఉంటుందన్నారు. మంథని నియోజకవర్గ వ్యాప్తంగా మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత గొప్పగొప్ప కార్యక్రమాలు చేపట్టుతామని, గతంలో మాదిరిగా సామూహిక వివాహలు జరిపిస్తామని, హైదరాబాద్‌లో రెండువసతి గహాలు ఏర్పాటు చేసి పేదబిడ్డల ఉన్నత చదువులకు రూపాయి ఖర్చు లేకుండా వసతి కల్పిస్తానని, గృహ లక్ష్మిపథకం ద్వారా ఇండ్లు మంజూరీ చేసి తామే స్వయంగా గృహ ప్రవేశాలు చేయిస్తామని హమీ ఇచ్చారు. పనిచేసే నాయకుడు ఎవరు అబద్దాలతో ఓట్ల కోసం మాయమాటలు చెప్పే నాయకులు ఎవరో ప్రజలు ఆలోచన చేసి మంథని నియోజకవర్గానికి వెలుగులు వచ్చేలా నిర్ణయం తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పోరాటం ఫలితమే కార్మిక హక్కులు

ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

జాతీయ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగానే సింగరేణి కార్మికుల హక్కులు పరిరక్షించబడ్డాయని, ముఖ్యంగా శ్రామికుల కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ పోరాటం ఫలితంగానే కార్మికులకు హక్కులు లభించాయని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్‌కుమార్ మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు ఎప్పుడో జరగాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం టీబీజీకేఎస్ కార్మిక సంఘం వైఖరి వల్ల వాయిదా పడుతూ వస్తున్నాయని అన్నారు. డిప్యూటీ ఆర్ ఎల్ సి ఆధ్వర్యంలో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో అక్టోబర్ నెలలో సింగరేణి సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిందని తెలిపారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు సంఘం ఎన్నికల నిర్వహణ విషయంలో తాము ఓడిపోతామనే భయంతో కాలయాపన చేయడం జరిగిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని తమ సంఘం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేసినప్పటికీ ఎన్నికలు నిర్వహించ కుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తెలిపారు. ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే అక్టోబర్ 28న గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని కోరారు. టీబీజీకేఎస్ కార్మిక సంఘం సింగరేణిలో గుర్తింపు సంఘంగా గెలిచిన అనంతరం యాజమాన్యంతో ఒక్కరోజు కూడా స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించలేదని అన్నారు సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని 14 కార్మిక సంఘాలతో పాటు ఐదు జాతీయ కార్మిక సంఘాలు బలంగా కోరుకుంటున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, నాయకులు సప్ప కష్ణమూర్తి దేవా తదితర కార్మికులు పాల్గొన్నారు.



సీతక్క గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి

కాంగ్రెస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి బైరెడ్డి భగవాన్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అసెంబ్లీ ఎన్నికల్లో సీతక్క గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ మండల ఎన్నికల ఇన్చార్జి బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో బైరెడ్డి భగవాన్ రెడ్డి, రేగ కళ్యాణి హాజరై మాట్లాడారు. తెలంగాణ తల్లి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రాన్ని చేశారని అన్నారు. తలాపున ఉన్న నీటిని, ఇసుకను దొంగతనంగా తరలించి స్థానికులకు చేసిందేమీ లేదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపు ఆరు గ్యారంటీలను అమలుచేస్తామని అన్నారు. అందుకే ప్రతి ఒక్క కార్యకర్త చిత్తశుద్ధితో పని చేసి, కాంగ్రెస్ గెలుపు కోసం పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల జిల్లా నాయకులు, మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము సర్వసభ్య సమావేశం నేడు శుక్రవారం పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని సిఈఓ సంతోష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 1.4.2023 నుంచి 29.9.2023 వరకు జమ ఖర్చుల ఆమోదం, ఆదాయ, వ్యయ పట్టిక ఆమోదం గురించి, 2023-24 ఆర్థిక సంవత్సరం ఆడిట్ కాపీ ఆమోదం తదితర అంశాల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జాతీయ బిసి సంఘం జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య గురువారం ఒకప్రకటనలో కోరారు. జర్నలిస్టులు స్వరాష్ట్ర సాధనలో, కరోనా విపత్తు సమయంలో అందించిన సేవ గొప్పదన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు సమాచారం చేరవేయడం, సమస్యలను తీసుకపోవడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు.

ఇదేం నిర్భందం...



- ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ నాయకులను అడ్డగించి లాక్కెళ్ళిన పోలీసులు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను గురువారం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై కలిసి వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నించిన ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ నాయకులను ములుగు పట్టణ పోలీసులు అడ్డుకొని లాక్కెళ్ళడం ఇదేం నిర్బంధమని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులపై ఇంత నిర్బంధం విధించాల్సిన అవసరం లేదని అన్నారు. ఉద్యోగుల పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అనేక ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో 2023 జూలై 1 నుండి అమలు జరిగేలా నూతన పే రివిజన్ కమిటీని ఏర్పాటు చేస్తూ మధ్యంతర భృతి(ఐఆర్) మంజూరు చేయాలని అన్నారు. 2004 సెప్టెంబర్ 1 నుంచి నుండి నియమితులైన ఉద్యోగులకు కాంట్రిబ్యుటరి పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ పెన్షనర్ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల, పెన్షనర్ల జీత, భత్యాలను ప్రతి నెల మొదటి తేదీన చెల్లించాలని,నూతన జిల్లాలకు పాత జిల్లాల ప్రాతిపదికన క్యాడర్ ను మంజూరు చేయాలని కోరారు. తదితర అన్ని డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. 317 జీవో అమలు వల్ల నష్ట పోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ జాయింట్ కన్వీనర్, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, కో కన్వీనర్, టీఈఏ జిల్లా అధ్యక్షులు గుల్లగట్టు సంజీవ, కో కన్వీనర్, టీటీయూ జిల్లా అధ్యక్షులు సర్వర్ అహ్మద్, కో కన్వీనర్ ఎస్సి ఎస్టియు ఎస్టిఎస్ జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు, కో కన్వీనర్, సీపీఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రకు రుణపడి ఉంటాం...

- జర్నలిస్టు ఇళ్ల స్థలాల సాధన సమితి కన్వీనర్ తిక్క ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో వివిధ వార్తా పత్రికల్లో మీడియా చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టులమంతా ఎల్లప్పుడూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి రుణపడి ఉంటామని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన సమితి కన్వీనర్ తిక్క ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో మరియు రేగొండ మండలంలో పనిచేస్తున్న 50 మంది అర్హులైన జర్నలిస్టులకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా చేతుల మీదుగా ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయదాన్ని సంతోషిస్తూ



గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీఎం కేసీఆర్ ,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తిక్క ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో పని చేస్తున్న జర్నలిస్టులకు 2013లో 47 మందికి 2023లో 50 మంది మొత్తం సుమారు వంద మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. జిల్లా కేంద్రంలో గత పది సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ సొంతిల్లు లేక కిరాయి ఇండ్లలో జీవిస్తున్న తమ బాధను ఎమ్మెల్యే అర్థం చేసుకుని ప్రత్యేక చొరవ చూపి ఇండ్ల స్థలాలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల సాధన సమితి కో కన్వీనర్లో కొల్లోజు రంజిత్ కుమార్, మోకిడి చిరంజీవి, కమిటీ సభ్యులు ఎర్రం సతీష్ కుమార్, అల్లం హరి వెంకట నారాయణ, కోంకుల సాంబయ్య, వనం విజయ్ కుమార్, బండారి రాజు, జర్నలిస్టులు బండ మోహన్, మేడ వెంకటస్వామి, బెల్లం తిరుపతి, గొల్లపల్లి నరేందర్, పవన్, మురళీకష్ణ, వడ్లూరి సతీష్ కుమార్, గుర్రం సంపత్ గౌడ్, రాంబాబు, ప్రవీణ్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటికో మనిషి.. ఊరికో వాహనంతో గౌడ గర్జనకు తరలిరావాలి

- గౌడ సంఘాల జేఏసీ నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, బుర్ర రమేష్ గౌడ్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇంటికో మనిషి..ఊరుకో వాహనంతో అక్టోబర్ 1న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించే గౌడ గర్జనకు తరలివచ్చి విజయవంతం చేయాలని గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు బోనగాని యాదగిరిగౌడ్, పులి శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని సివిల్ కాంట్రాక్ట్ అసోసియేషన్ భవనంలో గౌడ సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గౌడ గర్జన వాల్ పోస్టర్లు, కరపత్రాలను గౌడ సంఘాల జేఏసీ నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా బోనగాని



యాదగిరి గౌడ్, పులి శ్రీనివాస్ గౌడ్, బుర్ర రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ..రాజ్యాధికారంలో మేమెంతో మాకంతా వాటా దక్కాలనే డిమాండ్ తో ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంగా గౌడ గర్జనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించి ఆయా రాజకీయ పార్టీల మేనిఫెస్టోలలో గౌడ కులస్తుల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా..అందులో 7 జనరల్ స్థానాలలో ఒకటి గౌడ్ లకు కేటాయించాలని డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు, గౌడ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి త్వరలోనే భూమి పూజ కార్యక్రమం ఉంటుందని అన్నారు. దీనికి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ నాయకులు బొమ్మ సమ్మయ్య గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, శ్రీపతి ప్రభాకర్ గౌడ్, వేముల మహేందర్ గౌడ్, మాటూరి రవీందర్ గౌడ్,పర్కాల సమ్మయ్య గౌడ్, తాటి అశోక్ గౌడ్, పులి వేణు గౌడ్, ఏరుగొండ గణపతి గౌడ్, వడ్లకొండ రమేష్ గౌడ్, మాచర్ల నర్సయ్య గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర సదానందం గౌడ్, బోడిగ వసంత శంకర్ గౌడ్, బండి రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ -తాడ్వాయి

రాబోయే ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బోల్లు దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. మండల ఇన్‌చార్జీలు జిల్లా సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి,



మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు అయుబ్ ఖాన్ హాజరై మాట్లాడారు. తుక్కుగూడలో జరిగిన విజయ భేరి సభలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన, ఆరు గ్యారెంటీ కార్డులను నేడు మండల వ్యాప్తంగా ప్రతి గడప, గడపకు ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. ఈ ఆరు పథకాలు ప్రతి ఇంటికి గడపగడపకు చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకొల తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్, జిల్లా సీనియర్ నాయకులు ఆరేం లచ్చుపటేల్, నాగేశ్వర రావు, బేజ్జురి శ్రీనువాస్ , తాండాల శ్రీను, కాంగ్రెస్ పార్టీ స్టేట్ డైరెక్టర్లు మహిళా నాయకులు ఇన్చార్యులు పాల్గొన్నారు.



నెలకు రూ.2500 అందజేస్తాం : ఎమ్మెల్యే

నవతెలంగాణ -ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి మహిళకు నెలకు రూ.2500 అందజేస్తామని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు పట్టణ కేంద్రంలోని ఎస్సీ వాడకు చెందిన ఓరుగంటి సరోజన బలుగూరి లలిత, దేవునూరి ఇందిర, బలుగూరి సుజాత కొయ్యడ ప్రమీల, కోతి రాణి ఓరుగంటి చిన్న రాజమ్మ పెండల లత, ఓరుగంటి శ్రీవిద్య ఓరుగంటి జ్యోతి, గడ్డం సాంబలక్ష్మి గడ్డం సుకన్య కొయ్యడ సార లక్ష్మి, గుగ్గిళ్ళ లక్ష్మి, దేవునూరి సుగుణ బల్గురి భాగ్య ,భారపక సమ్మక్క ఓరుగంటి సులోచన, ఓరుగంటి సుశీల లతో పాటు 30 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ.2,500 విద్యార్థులకు రూ. 5లక్షలతో భరోసా కార్డుఆసరా స్కీమ్ కింద రూ.4 వేల వద్యాప్య పెన్షన్ రూ. 500కే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ఏటా రైతులకు రూ.15వేల సాయం, రైతు కూలీలకు రూ. 12 వేల సాయంతో ఏకకాలంలో 2 లక్షల ఋణమాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భానోత్ రవిచందర్,ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోగిల రాంబాబు ఓరుగంటి అనిల్, ఓరుగంటి కష్ణ, కనకంబ్రది, తదితరులు పాల్గొన్నారు.



మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-చిట్యాల

గత పది రోజుల క్రితం చిట్యాల మండలంలోని చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన గోపగాని సతీష్ ప్రమాదవశాత్తు కరీంనగర్ జిల్లాలో ఆక్సిడెంట్లో మృతి చెందాడు. గురువారం బాధిత కుటుంబాన్ని 2004 -2005 బ్యాచ్ చెందిన పదవ తరగతి మిత్రులం దరు కలిసి పరామర్శించి రూ.26వేలు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బొచ్చు రాజు, పింగిలి శ్రీకాంత్, మహేష్, దుగ్యాల రమేష్, బుర్ర వెంకటేష్,చింతల రాజేందర్ ,అంబల అచ్చి,పడిదల శ్రీనివాస్, పడిదల స్వామి, చిక్కుల నరేష్, వంగ పున్నం, తదితరులు పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలం సూరారం గ్రామానికి చెందిన పుల్యాల దుర్గమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కిలోల బియ్యం, వంట నూనె సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తిరుమల-ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేశ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముల్కల శ్రీను, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ముక్తేష్, మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, వార్డ్ మెంబర్ సంధ్య, ఎస్సీ సెల్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొయ్యల శ్రీను,సీనియర్ నాయకులు మహేష్ రెడ్డి, ముదురుకోళ్ల రాజేశం, మందపెల్లి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అసమానతలపై అక్షర యుద్ధం చేసిన కవి గుర్రం జాషువా



నవతెలంగాణ- మరిపెడ

అసమానతలపై అక్షర యుద్ధం చేసిన నవయుగ చక్రవర్తి వైతాళికుడు గుర్రం జాషువా అని కెవిపిఎస్ మండల అధ్యక్షులు తప్పెట్ల విజయ్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ కవితాన్నే ఆయుధంగా చేసుకుని వర్ణ వ్యవస్థ పైన సంకుచిత భావాలతో అక్షరస్త్రాలను సంధించిన గొప్ప కవి రచయిత గుర్రం జాషువా అన్నారు. అనేక అవార్డులు, పుస్తకాలను రచించి సమాజాన్ని మేల్కొల్పిన మహనీయులన్నారు. ఆయన ఆశయాల సాధనల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పత్తిపాటి వినయ్, నందిపాటి నవీన్, మల్లెపాక విజయ్, గోపి రమేష్, మధుసూదన్, వడ్లకొండ నరేష్, తదితరులు ఉన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-నెల్లికుదురు

భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో కార్యకర్తలతో కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి వేడుకలు నిర్వహించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో నాయకులు మౌనేందర్ సలుగు పూర్ణచందర్ వారి పల్లి పూర్ణచందర్. రత్నపూర యాకయ్య మౌలానా మల్లేష్ యాక సాయిలు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కందునూరి కొమురయ్య 11వ వర్ధంతి



నవతెలంగాణ -ఇనుగుర్తి

మండల కేంద్రంలో స్వర్గీయ కందునూరి కొమురయ్య సార్ 11వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి మరియు వద్దిరాజు కిషన్ సోదరులు విగ్రహానికి గజమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, వాలీబాల్ క్రీడలో ఇనుగుర్తి గ్రామానికి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన ఘనత గ్రామానికి చెందిన కందునూరి కొమురయ్య సార్కే దక్కుతుంది. ఇనుగుర్తి గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా పనిచేసిన కందునూని కొమురయ్య కన్న వెంకట్ నారాయణతో పాటు మండల స్థాయిలో జాతీయస్థాయి క్రీడాకారులను తీర్చిదిద్దారు. కొమురయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు కాకపోయినప్పటికీ విద్యార్థులు వాలీబాల్ క్రీడలలో కనబరుస్తున్న ఆసక్తిని గమనించి వారికి వాలీబాల్ క్రీడలో శిక్షణ ఇచ్చారు. గ్రామానికి క్రీడలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు నిలబెట్టిన ఘనత కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డికొండ వెంకన్న, సట్ల బిక్షం ,కన్న సాంబయ్య, కందునూరి వెంకటేశ్వర్లు, శ్రీరాములు, పింగిలి శ్రీనివాస్, తమ్మడపల్లి కుమార్, వద్దిరాజు దేవేందర్, వెంకన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ పట్టా అధ్యక్షులు చంద్రయ్య, హరిచంద్, పరుపాటి రాజేందర్, మల్లారెడ్డి, మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అంతర్జాతీయ బ్యాట్మెంటన్ రేఫ్రీ కొమ్ము రాజేందర్, క్రీడాకారులు, అభిమానులు ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ ఆశయ సాధనకై ఉద్యమిద్దాం

నవతెలంగాణ-బయ్యారం

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో పి.ఎం.హెచ్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో స్వాతంత్ర పోరాట సమరయోధుడు భగత్ సింగ్ 116 వ, జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ..సుదీర్ఘంగా 200 సంవత్సరాలు పరిపాలించి బ్రిటిష్ ప్రభుత్వానికి గడగడలాడించిన షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని అన్నారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మన హక్కులు మన సమస్యలు పరిష్కరించుకోవాలంటే పోరాట బాట పట్టి భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, సంతోష్, జగన్, భాస్కర్, అరుణ్, మేఘనాథ్, సాయి కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలను ఆదుకుంటాం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబాలను ఆదుకుంటామని బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు లేగా రామ్మోహన్ రెడ్డి తెలిపారు.మండలంలోని మాటేడు గ్రామం కు చెందిన బీజేపీ యువ నాయకులు చెన్నబోయిన రాజు మాత మూర్తి చెన్నబోయిన మంగమ్మ ఇటీవల మతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను బుధవారం వారి స్వగృహంలో రామ్మోహన్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలకు బిజెపి అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ కార్యకర్తలను కాపాడుకునేందుకు అన్ని విధాలా కృషి చేస్తామని తెలిపారు. ప్రధాని మోడీ అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పాలకుర్తి నియోజకవర్గం లో పార్టీని పటిష్టపరిచి బిజెపి జెండాను ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ అధ్యక్షుడు బొమ్మ సురేష్, దేవరుప్పుల మండల ప్రధాన కార్యదర్శి కాసాని సత్తన్న, నాయకులు భానోత్ సురేష్, కడియం యాకన్న, వల్లపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవయుగ కవితా చక్రవర్తి జాషువా

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రం గాంధీ పార్కులో గుర్రం జాషువా 128వ జయంతి ఘనంగా నిర్వహించారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ మండుల మహేందర్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథులుగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, గుర్రం జాషువా జీవిత సాఫల్య అవార్డు గ్రహీత అక్కరం ప్రభాకర్ మాట్లాడుతూ కవణ తత్వం జీవనతత్వం రెండు వేరువేరుగా ఉండరాదని నిస్సప్తంగా ప్రకటించిన వాడు గుర్రం జాషువా కనుకనే నవయుగ కవితా చక్రవర్తిగా శోభిల్లారు. అన్నారు మహాకవిగా గుర్రం జాషువా "గౌరవం కులానికా..? లేక కలానికా"? అని ప్రశ్నించారు అన్నారు . నిమ్న జాతుల కన్నీటి నీరదమును పిడుగులై దేశమును కాల్చివేయుమని హెచ్చరించాడు అన్నాడు . తన కాలంలో సాంఘిక దురాచార తుఫాను గాలులను మొక్కవోని దీక్షతో ఢీకొన్న ధీశాలి జాషువా అని అన్నారు. నేటి కవులు, కళాకారులు, యువత గుర్రం జాషువా అడుగుజాడల్లో నడిచి అస్పృశ్యత, అంటరానితనానికి వ్యతిరేకంగా తమ కవితల ద్వారా సమాజాన్ని మేల్కొల్పాలని కవులను, కళాకారులకు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు అలువాల ఆనంద్ బిర్రు కిరణ్ కుమార్ నాగేల్లి సురేష్ ఎర్పుగొండ నరసింహారావు.మచ్చ వెంకన్న కొమ్ము శ్రీనివాస్ చేపూరి గణేష్ శేషం ప్రశాంత్ ఖాదర్ బాబా కొత్తపెల్లి రాజ్ బందు నాగేష్ సిరిపురం రాములు ప్రముఖ ఉపాధ్యాయులు కందగట్ల వెంకన్న కడారి శ్రీనివాస్ నునావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు స్నేహితుడి కుమారుడు మృతి చెందగా ఆ కుటుంబానికి తొర్రూరు హై స్కూల్ 1982 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేయూత అందించారు. 1982 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రుడు పిల్లి బిక్షపతి కుమారుడు పిల్లి కుమార్ మరణ వార్త తెలుసుకున్న స్నేహితులు సాయం చేయాలనే సంకల్పంతో నిధులు సమకూర్చుకొని బుధవారం మండలంలోని గుర్తూరు గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శలో ప్రతికంఠం దేవేందర్ రాజు, కల్లెడ వెంకటేశ్వర్లు, ముడుపు నర్సింహారెడ్డి, అంజయ్య, విజయ్ కుమార్, ఉమారాణి, శ్రీమతి, యశోద, వాణిలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం విలేజ్ గ్రామంలో అనారోగ్యంతో మతి చెందిన కందాల వెంకటయ్య సతీమణి కందాల అనసూర్య గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందినారు. ఆ కుటుంబం అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉన్నందున స్థానికులు ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం షేక్ అఫ్జల్ ఫోటో స్టూడియో వారు 2000 రూపాయలు ఆర్థిక సాయం అందించగా ,వార్డు సభ్యులు తుంపెల్ల వెంకన్న 50 కిలోల బియ్యం అందజేయగా ప్రముఖ వ్యాపారవేత్త చిల్లంచర్ల సతీష్ 60 కేజీల బియ్యం అ కుటుంబానికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో షేక్ అఫ్జల్, తుంపెల్ల వెంకన్న, రామడుగు ధర్మచారి, కమటం స్వామి, బుల్లోజు రామ్మోహన్, ఉల్లి వెంకటేశ్వర్లు, కత్తెరసాల శ్రీనివాస్, దామోదర్ లో పాల్గొన్నారు.

ప్రవక్త జన్మదిన సందర్భంగా రక్తదానం



నవతెలంగాణ-జనగామ

మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా జనగామ లోని ఏక్ మీనార్ మసీదులో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. మోమిన్ యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. 25 మంది యువకులు ఈ శిబిరంలో రక్తదానం చేశారు. ఈ శిబిరాన్ని జనగామ ఏసిపి దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ దేవేందర్ రెడ్డి తో పాటు మసీదు కమిటీ అధ్యక్షుడు జమాల్ షరీఫ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా నిలిచే మీలాదున్నబీ పండుగ సందర్భంగా యువకులు రక్తదానం చేయడం ఆపదలో ఉన్న వారికి ప్రాణం పోయడం లాంటిదని పేర్కొన్నారు. ప్రవక్త లాంటి మహనుభావుని జన్మదిన సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు అలవర్చుకోవడం మంచిదని ఆయన సూచించారు. ప్రతి సంవత్సరం యువకులు ఇలా రక్తదానం చేయడానికి ఆసక్తి చూపడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, వైద్యాధికారి డాక్టర్ సుగుణాకర్ రాజు, మోమిన్ యూత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు రఫీ మతీన్, ఫజులుర్ రహ్మాన్, మౌలానా ఫైసల్ ఇస్లాం , ఫయాజ్ ఆసిఫ్ అష , సల్మాన్ , అర్షద్ , జావీద్ ,షానవాజ్ ,తారిఖ్ ఇలాహి, జహంగీర్ , ఇక్బాల్ , డాక్టర్లు రహీం ,రమేష్ తదితరులు పాల్గొన్నారు .

గంగమ్మ ఒడికి చేరిన గణనాధుడు

నవతెలంగాణ-గార్ల

గార్ల పట్టణంతో సహ మండల పరిధిలో ని పినిరెడ్డిగూడెం, గోపాలపురం, మర్రిగూడెం, సీతంపేట, రాంపురం, మద్దివంచ, పుల్లూరు, పోచారం, బుద్దారం, ముల్కనూరు, పెద్ద కిష్టాపురం తదితర గ్రామాలలో గురువారం గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన మండ పాలలో కొలువై న గణేష్ విగ్రహ కమిటిల అధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు కొలువై వివిధ రకాలైన పూజలు అందుకున్న గణనాథున్ని యువతి,యువకులు, చిన్నారులు, మహిళలు,వృద్దులతో సహ చిన్న పెద్ద తేడాలు లేకుండా నత్యాలు చేస్తూ బ్యాండ్ మేళా లతో భారీ పట్టణ పురవీధులలో భారీ ఊరేగింపు చేపట్టి ఆయా గ్రామాల సమీపంలో ఉన్న చెరువులు, కుంట లకు తరలించి ఘనంగా నిమజ్జనం చేశారు. గార్ల పట్టణంలో పలు విధుల లోని గణేష్ ని విగ్రహాల ను స్థానిక పాకాల చెక్ డ్యాం లో నిమజ్జనం చేశారు.నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం కలుగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై బానోత్ వెంకన్న అధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నిమజ్జనం చేసిన స్థానిక బతుకమ్మ ఘాట్ వద్ద నిమజ్జనం చేస్తున్న సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ అన్ని ఏర్పాట్లు చేశారు. గణేష్ నిమజ్జనాన్ని జడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి, పంచాయతీ కార్యదర్శి కుమారస్వామి తదితరులు దగ్గర ఉండి పర్యవేక్షించారు.

సురేఖ మెడికల్ షాపు అధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

స్థానిక నెహ్రూ సెంటర్లో ఉన్న సురేఖ మెడికల్ షాపు యజమానులు కమల్ కుమార్ అగర్వాల్,మనోజ్ కుమార్ అగర్వాల్ ల అధ్వర్యంలో గణేష్ నిమజ్జనం వేడుకల సందర్భంగా భక్తులకు ఉచితంగా మజ్జిగ, చల్లని త్రాగునీటి ని పంపిణీ చేశారు.



మృతుడి కుటుంబానికి నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ



నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు తండ్రి ఊర రాజేశ్వరరావు గుండెపోటుతో మతిచెందగా తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి మతికి గల కారణాలను సర్పంచ్ రవీందర్రావును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి గణపతి రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు మచ్చా రవీందర్, సుధాటి వెంకన్న, కరుణాకర్, తిప్పర్తి సాంబశివరెడ్డి, పర్నెం తిరుపతిరెడ్డి, రైతు నాయకులు వరికెల కిషన్ రావు, లోకాటి నగేష్, వెంకటేష్, నగేష్, ఇటీకాల నర్సింగరావు, ప్రభాకర్,వేణు, మల్లారెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

8

హనుమకొండ

శుక్రవారం | సెప్టెంబర్ 29, 2023 | www.navatelangana.com

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఎన్నిక

నవతెలంగాణ-వేలేరు





నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ధర్మసాగర్ పంచాయతీ సమితి ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎం కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఎండి అంకుషావలి ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పరిశీలకు లుగా హనుమకొండ జిల్లా అధ్యక్షులు చాగంటి రవి, ప్రధాన కార్యదర్శి ఎస్కె.సందాని, ఎన్నికల అధికారిగా టీఎస్ యుటిఎఫ్ వేలేరు మండల అధ్యక్షులు గడ్డి శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నికైన కిరణ్ కుమార్, ఎండి అంకుశావళి మాట్లాడుతూ నాలుగో తరగతి ఉద్యోగుల సంక్షేమానికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ సమితి నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

నాయిని రాజేందర్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్

దాస్యం ప్రజా సేవకుడు : బీఆర్ఎస్ కార్పొరేటర్లు



నవతెలంగాణ-హన్మకొండ

ఎలాంటి దందాలు, వ్యాపారాలు చేయకుండా కేవలం ప్రజాసేవ చేస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌పై నిరాధార ఆరోపణలు చేస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్ అని కేవలం ఎన్నికల సమయంలో డబ్బులు సంపాదించుకునే బ్రోకర్ అని వరంగల్ పశ్చిమ బీఆర్ఎస్ కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కిషన్, చిన్నం మధు తదితరులు ధ్వజమెత్తారు. గురువారం హనుమకొండ అశోక కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్‌పై నాయిని రాజేందర్ రెడ్డి కేవలం డబ్బుల కోసమే నిరాధార ఆరోపణలు చేస్తున్నారని కేవలం ఎన్నికల సమయంలో ఇతర పార్టీల దగ్గర డబ్బులు దండుకుని పబ్బం గడుపుకునే నాయకుడు రాజేందర్ రెడ్డి మాత్రమే అని అన్నారు. గతంలో కూడాఇలా అనేక ఆరోపణలు చేశారని వాటన్నిటికీ పత్రికా ముఖంగా మేము సమాధానాలు చెప్పామని అన్నారు. వడ్డేపల్లి లో శేషగిరిరావు అనే వ్యక్తి తన స్థలం ప్రభుత్వ స్మశాన వాటికకు ఇచ్చారని దానికి బదులుగా జూ పార్కు సమీపంలో గ్రేటర్ మున్సిపల్ కౌన్సిల్ అధికారికంగా తీర్మానం చేసి అతనికి ఇచ్చిందని ఇందులో దాస్యం ప్రమేయం ఏముందని ప్రశ్నించారు. అసలు కబ్జాలు చేయడంలో రాజేందర్‌రెడ్డికి మించిన వారు ఎవరు ఉన్నారని కాకతీయ యూనివర్సిటీలో మూడు ఎకరాలకు పైగా కబ్జా చేశారని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తన కార్యకర్తలకు ఇందిరమ్మ ఇల్లు అమ్ముకున్నారని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల సమయంలో అటు అభ్యర్థి దగ్గర ఇటు దాస్యం దగ్గర కూడా బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు తీసుకున్నారని ఆరోపించారు. అతని భూదందాల గురించి అతని చరిత్ర మొత్తం కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ప్రెస్ క్లబ్ లో విలేకరుల సాక్షిగా బయటపెట్టాడని ముందుగా వాటికి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఎలాంటి వ్యాపారాలు చేయకుండా కేవలం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సేవకు అంకితం అవుతున్న దాస్యం వినయ్‌భాస్కర్‌పై మరోసారి ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, సుంచు అశోక్ టిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారంకు చెందిన చల్లలక్ష్మి, సూరంపేట గ్రామానికి చెందిన జున్నుతల లక్ష్మారెడ్డి అనారోగ్యాలతో బాధపడుతూ గురువారం మరణించారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి వారి భౌతిక కాయలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఆయన వెంట పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచులు అరకిళ్ల ప్రసాద్, బొల్లెద్ల రజిత రఘుపతిరెడ్డి, ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, ఉప సర్పంచ్ సుమన్, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ రాజిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, డిటిరెడ్డి, సదయ్య, సంపత్ పాల్గొన్నారు.

7న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 7న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు సమావేశానికి తప్పక హాజరుకావాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వచ్చే నెల మూడో తేదీలోగా సంబంధిత శాఖల పూర్తిస్థాయి రిపోర్టులను మండల పరిషత్తు కార్యాలయంలో అందజేయాలని సూచించారు. సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు మాత్రమే హాజరుకావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ దిగువ స్థాయి సిబ్బందిని పంపించవద్దని ఎంపీడీవో సూచించారు.

ప్రతీ ఒక్కరు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

ప్రతి ఒక్కరు తెలంగాణ కార్మికశాఖ సీఎస్‌సీ హెల్త్ కేర్ కార్డు ను ఉపయోగించుకోవాలని వరంగల్ జిల్లా లేబరు కార్డు కన్వీనర్ రవితేజ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామ పంచయతీ, యస్ సీ కమిటీ హాల్‌లో తెలంగాణ కార్మిక శాఖ కింద సమోదిత కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం కార్మికశాఖ అధ్వర్యంలో గ్రామ ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సంస్థ ద్వారా అన్నీ రకలా వైద్య పరిక్షలు పూర్తి ఉచితంగా నిర్వహించబడతాయన్నారు. అందుకు ప్రతి ఒక్కరు మీ ఆధార్‌కార్డ్, లేబర్ రిజిస్ట్రేషన్ కార్డ్‌ని క్యాంపు సైట్‌కి తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు.లేబర్ కార్డు కలిగి ఉన్న అందరికి రక్త ,మూత్ర ,గుండె ,ఊపిరితిత్తులకు సంబంధించిన 53 రకాల వైద్య ఆరోగ్య పరిక్షలు ఉచితంగా నిర్వహిచ్చమ్మన్నారు. ఈ వైద్య శిబిరంన్ని ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించామన్నారు.పూర్తి సమాచారం కోసం లేబర్ కార్యాలయం హెల్త్ కేర్ వరంగల్ అర్బన్ జిల్లా సంప్రదించండి రవితేజ ఇల్లందుల 8008248494, శశిధర్ క్యాంప్ కోఆర్డినేటర్ 9652076728 సప్రదించలని ఈ సంధ్బంగా తెలిపారు. కార్యక్రమంలో సీ ఎస్ సీ సిబ్బంది, ఏ ఎన్ ఎం లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ వ్యాఖ్యలపట్ల టీడీపీ ఖండన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

చంద్రబాబు అరెస్టుపై తెలంగాణలో రాస్తారోకోలు ధర్నా చేస్తామంటే బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారకరామరావు అనడం చాలా తీవ్రంగా ఖండిస్తున్నాం. హనుమకొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్అర్షన పెళ్లి విద్యాసాగర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి ఆదరణ చూసి కల్వకుంట్ల తారక రామారావుకి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి ఎందుకంటే తెలంగాణలో తెలుగుదేశం పార్టీ స్ట్రాంగ్ ఉంది. టిడిపి ఆదరణ చూసి ఎవరూ లేక పిచ్చిపిచ్చిగా మాట్లా డుతున్న మిస్టర్ కేటీఆర్ నీ పరిపాలన అంతం అయిపోయింది కేవలం ఇంకా రెండు నెలలు మాత్రమే ఉంది. తెలంగాణ ఉద్యమ కాలంలోతెలంగాణ రావడానికి మీరు ఢిల్లీలో ధర్నాలు రాస్తారోకోలు రోజు చేశారు మరి అక్కడి ప్రభుత్వం మిమ్మల్ని ఇక్కడ చేసుకో వద్దు ఆ రోజు అనలేదు కదా ప్రజాస్వామ్యంలో ప్రతిఒక్కరికి స్వేచ్ఛ హక్కు కలిగి ఉంటుంది. తెలంగాణ ఉద్యమ కాలంలో సకలజనుల సమ్మె ఆర్టీసీ సమ్మెవంటి ఎన్నో కార్యక్రమాలు చేసినప్పుడు గుర్తుకు రాలేదా అన్నారు.

అందుబాటులో ఉచిత కార్పొరేట్ స్థాయి వైద్యం



అందుబాట్లో ఉచిత కార్పొరేట్ స్థాయి వైద్యం..

ఎస్సారెస్పీ, దేవాదులతో నర్సంపేటలోనే లక్ష ఎకరాల సాగు

'పెద్ది సుదర్శన్‌రెడ్డి'ని అశీర్వదించండి..

మరింత అభివృద్ధి చేసే పూచి నాది..

రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి టీ.హరీష్‌రావు



నవతెలంగాణ-నర్సంపేట

ఒకనాడు పెద్ద పట్టణాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం నేడు తెలంగాణలో అందుబాట్లోకి రాబోతుందని రాష్ట్ర వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. గురువారం నర్సంపేటలోని సర్వాపురంలో జిల్లా ఆసుపత్రి ఆవరణంలో రూ.183 కోట్లతో మంజూరైన వైద్య విద్య కళాశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మార్కెట్ యార్డు ఆవరణంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో హరీష్‌రావు ముఖ్య అతిథిగా మాట్లాడారు.సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశం గర్వించేలా అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. వైద్య ఖరీదుగా మారిన నేటి పరిస్థితిలో ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయడానికి సంకల్పించారన్నారు. తొమ్మిదేండ్లలో 29 వైద్య కళాశాలలను నెలకొల్పి పేద, సామాన్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను డాక్టర్‌లుగా తీర్చిద్ది వారిచే సేవలను అందించడానికి ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఇప్పటి దాకా ఎంజీఎంలో అందే వైద్య సేవలు నర్సంపేటలో మెడికల్ కాలేజ్ ఏర్పాటుతో 150 మంది వైద్యులచే అందుబాట్లోకి రానుందన్నారు. మహబూబాబాద్, భూపాలపెల్లి, జనగాం, ములుగువంటి ప్రాంతాల్లోనూ వైద్య సేవలు విస్తరిస్తున్నాయని చెప్పారు. నర్సంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందడుగు వేసేలా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నిరంతరం కష్టపడుతున్నాడని అభినందించారు. ఇదే కాకుండా రూ.75 కోట్లతో 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ ఆధునిక పనిముట్లను సీఎం కేసీఆర్‌ను ఒప్పించి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా తీసుకొచ్చి రైతులకు అండగా నిలుస్తున్నాడని తెలిపారు. దేవాదుల ప్రాజక్టు ద్వారా రంగయ్య చెరువు, పాకాలకు గోదావరి నీళ్లను తీసుకరావడంలో పెద్ది శ్రమ అంతాఇంతా కాదన్నారు.

ఎస్సారెస్పీ డీబీఎం 38,40,41ద్వారా, దేవాదుల ఎత్తిపోతలతో నియోజకవర్గంలో లక్ష ఎకరాలను సాగులోకి తీసుకొచ్చినందున రెండు పంటలు పండుతున్నాయని తెలిపారు. 13 చెక్‌డ్యామ్‌లతో 39 కిలో మీటర్ల దూరంలో నిండుకుండాల కన్పిస్తుండడం ఆనందంగా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో పెద్దిని తిరిగి ఆశీర్వదించినట్లయితే ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులు ముందకు తీసుకెళ్లి అభివృద్ధి చేసే పూచి నాదని హామీనిచ్చారు.

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ పోడు రైతులకు అటవీ హక్కు పత్రాలను అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. కొందరు కాంగ్రెస్ నేతలు సోనియమ్మ హాయంలోనే పట్టాలిచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆ సోనియమ్మే నాడు గిరిజనులందరికి, గిరిజ నేతరులకు పట్టాలు ఆపారన్నారు. మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్, తండాలను గ్రామ పంచాయతీలను చేసింది కేసీఆర్ మాత్రమేనన్నారు. దాని ఫలితంగా నేడు ప్రతి తండాకు బీటీ రోడ్డు, సీసీ రోడ్లువచ్చాయని, గిరిజన పిల్లలు 10 శాతం రిజర్వేషన్‌తో అన్ని రంగాల్లో ముందుకు దూసుకొళ్లుతున్నారని సంతృప్తిని వ్యక్తం చేశారు. మహబుబాబాద్ ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ వారు ఎన్నికలు వస్తున్నాయని పగటి వేశగాళ్లలా వస్తున్నారని ఎద్దేవజేశారు.

వైద్య కళాశాల ఏర్పాటు జీవితంలో మరిచిపోలేనిది: పెద్ది

నర్సంపేటలో వైద్య కళాశాల ఏర్పాటు తన జీవితంలో ఆనంద పడిన శుభఘటియలుగా నలిచిపోతాయని అడిగిన వెంటనే మంజూరు చేసిన సీఎం కేసీఆర్, సహకరించిన మంత్రి హరీష్‌రావుకు జీవితాంతం రుపడి ఉంటానన్నారు. రెండు దఫాలుగా వడగండ్లతో నష్టపోయిన నర్సంపేట రైతులను సీఎం కేసీఆర్ పరిహారం అందజేసి అండగా నిలిచాడన్నారు. నర్సంపేట పర్యటనలో రైతులను ఓదార్చేందుకు వచ్చిన కేసీఆర్‌ను విజ్ఞప్తి చేయగా 30 వేల పై చిలుకు రైతులకు 10 వేల చొప్పున నష్టపరిహారం అందించడమే కాకుండా 35.50 కోట్ల సబ్సిడీతో 75 కోట్ల విలువజేసే వ్యవసాయ ఆధునీకరణ పనిముట్లను మంజూరు చేశారన్నారు. కాంగ్రెస్‌కు చెందరు దద్దమ్మలు యాంత్రీకరణ పరికరాలకు ధరలు ఎక్కువ ఉన్నాయని రైతులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. తక్కువ ధరతో యాంత్రీకరణ పరికరాలను అందిస్తున్నామని ఇప్పుడు మొఖం ఎక్కడ పెట్టుకుంటారో చెప్పాలన్నారు.మరో జాతీయ పార్టీ బీజేపీ అధికారంలో ఉండి జీఎస్టీ పేరిట రైతుల యాంత్రీకరణ పరికరాలపై పన్నులు వసూళ్లు చేస్తుందని దమ్ముంటే పరికరాలపై జీఎస్టీని మాఫీ చేసి మాట్లాడాలన్నారు. ప్రాజెక్టులతో నర్సంపేటలో వ్యవసాయ పండుగ సాగుతుందని తెలిపారు. ఓ మాజీ ఎమ్మెల్యే కాంట్రాక్టు పనులు చేసి మాధన్నపేట చెరువుల్లో తట్టెడు మట్టి ఎత్తకుండనే బిల్లులు కాజేశాడని ఆరోపించారు. మిగిలిపోయిన మినీ ట్యాంకు బండ్ పూర్తి అయ్యేలా నిధులను కేటాయించాలని మంత్రి హరీష్‌రావును కోరారు. నెక్కొండ, దుగ్గొండి పీహెచ్‌సీలను సీహెచ్‌సీలుగా అప్‌గ్రేడ్ చేయాలని, నర్సంపేట సివిల్ ఆసుపత్రిలో మాత శిశుకేంద్రంగా ఏర్పాటు చేసి ప్రసూతి, పిల్లల వైద్య సేవలు అందుబాట్లోకి తీసుకరావాలన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు వంపిణీ చేశారు. దళిత బంధు, గృహలక్ష్మీ పథకం లబ్దిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య, జెడ్పీ వైఎస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, జెడ్పీటీసీ, ఎంపీపీ, పీఏసీఎస్ చైర్మన్‌లు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

వరికోల్ గ్రామంలో పర్యటించిన నేతలు

రూ.3.90 కోట్ల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని వరికోల్ గ్రామంలో గురువారం ఉదయం పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో ఏపిఎల్ హెల్త్ కేర్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టుమిషన్ శిక్షణా కేంద్రం అలాగే గ్రామంలో రూ.3కోట్ల 90లక్షలతో వరికొల్ నుండి హైబోత్ పల్లి, వరికొల్ నుండి చర్లపల్లి వరకు నూతనంగా నిర్మాణం చేపట్టనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఇండ్లు ఉన్నవారికి గహలక్ష్మి ఇల్లు ఇస్తున్నారని అర్హులైన కొంతమందికి ఇల్లు మంజూరు కాలేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా, ఎమ్మెల్సీ పోచంపల్లి ఇప్పటికే వంద డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఫంక్షన్ హాల్, ప్రతి గల్లీకి సిసి రోడ్లు, ఎక్కడ లేని విధంగా గ్రామపంచాయతీ భవనం కట్టించామని రాష్ట్రంలోనే వరికోలు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని ఇంకొక 3 వందల ఇండ్లు సీఎం కేసీఆర్ తో మాట్లాడి లబ్ధిదారులందరికీ న్యాయం చేకూరేలా చేస్తామని ఎవరు తొందరపడకుండా సమన్వయం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మచ్చా అనసూయ రవీందర్, జడ్పిటిసి పొడపాక సుమలత కరుణాకర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, గ్రామ సర్పంచ్ సాధువునిర్మల సమ్మిరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, జిల్లా రైతుబంధు కోఆర్డినేటర్ బొల్లే బిక్షపతి, పిఎసిఎస్ చైర్మన్ నల్లెల లింగమూర్తి, రైతు మండల కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, పలు గ్రామాల సర్పంచ్లు ఎంపీటీసీలు, యూత్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతుబంధు కన్వీనర్లు, సభ్యులు, బి.ఆర్.ఎస్.నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే పందుల గుడిసె తొలగింపు

అధికార పార్టీ నేతలు అభివృద్ధిని అడ్డుకుంటున్నారు

నవతెలంగాణ-ఆత్మకూర్



జాతీయ రహదారిని ఆనుకొని పెద్దమ్మతల్లి దేవాలయం, ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఉండే ప్రభుత్వ హాస్టళ్ల పక్కనే ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో ఉన్న పందుల గుడిసెను తొలగించాలని 3 సంవత్సరాల నుంచి నోటీసులు ఇచ్చిన తొలగించకపోవడంతో గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారమే తొలగిస్తుంటే అడ్డుకొని గ్రామ పంచాయతీ సిబ్బందిని, సర్పంచ్ ని ఇష్టరీతినా దూషించిన కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ పందుల వ్యాపారి దుగ్యాల రమేష్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సర్పంచ్ పర్వతగిరి రాజు ఫిర్యాదు చేశారు.బుధవారం రాత్రి ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి రాజు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను కలిసి ఆత్మకూరు గ్రామస్తులు, రైతులు,ప్రభుత్వ ఉద్యోగులు,1800 మంది విద్యార్థులు గ్రామములోని రైతువేదిక,పెద్దమ్మ దేవాలయం ను ఆనుకొని ఉన్న పందుల గుడిసె వలన దుర్వాసన వలన రోగాల బారినపడి ఇక్కడ ఉండలేక పోతున్నామని అందరూ పలుమార్లు ఫిర్యాదు చేయడంతో మూడు సంవత్సరాల నుంచి నోటీసులు ఇస్తున్నామని కలెక్టర్ కు తెలిపారు.దుగ్యాల రమేష్ నేనే తొలగిస్తానని రాతపూర్వకంగా గ్రామపంచాయతీలో రాసి సంవత్సరం గడుస్తున్న కూడా తొలగించకపోవడంతో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పందుల గుడిసెను తొలగించాలని పోతే దుగ్యాల రమేష్ అనే ప్రొఫెసర్ నన్ను గ్రామపంచాయతీ సిబ్బందిని నానా బూతులు దూషించారని కలెక్టర్ కు చెప్పారు.

ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన అసైన్డ్ భూమిని అప్పు కింద రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేస్తే తనువుల రామానుజం కూడా నా భూమి నాకు ఇప్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఫిర్యాదుల పేర్కొన్నారు. విచారణ జరిపించి పందుల గుడిసెను అక్కడి నుంచి తొలగించి యూనివర్సిటీ ప్రొఫెసర్ పందుల వ్యాపారి దుగ్యాల రమేష్ పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు.వెంటనే స్పందించిన కలెక్టర్ విచరణ చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.

విచక్షణ రహితంగా పురుగు మందులు వాడొద్దు

నవతెలంగాణ-పర్వతగిరి



రైతులు తమ పంటపొలాల్లో విచక్షణ రహితంగా పురుగు మందులు వాడొద్దు అని నాబార్డ్ జిఎం హరిగోపాల్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం మరియు మారి స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహిస్తున్న ప్రాజెక్టు కార్యక్రమాలను గురువారం రైతులతో ముఖాముఖి విశ్లేషించారు. అనంతరం ప్రజ్వల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా నాబార్డ్ జిఎం హరి గోపాల్ పాల్గొని మాట్లాడుతూ రైతులు పత్తి పంటలో భూసారం యాజమాన్య పద్ధతులపై అమలు చేస్తున్న విధానాల గురించి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజ్వల్ రైతు ఉత్పదాల సంఘం నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబోయే కార్యక్రమాలకు మహిళ సాధికారతను పెంపొందిం చుకోవాలని తెలిపారు.అలాగే నాబార్డ్ సహకారంతో కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి వారికి తోడ్పై నిలుస్తోందని అన్నారు.అనంతరం రైతులకు మామిడి మొక్కలు, లింగాకర్షణ బుట్టలు, చిగురు అట్టలు, రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, ప్రజ్వల్ రైతు ఉత్పద్దాల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి ప్రకాష్ రావు, సీఈఓ పెద్దపల్లి రామ్మూర్తి, బానోత్ వెంకన్న, ప్రాజెక్టు మేనేజర్ ఇన్నారెడ్డి, శ్రీధర్, హిమ హర్షిని, రవీందర్, రాములు, సంపత్ రావు, పద్మ ,భద్రమ్మ, అరుణ, లావణ్య, భద్రు నాయక్, వేణు, సుజాత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలి

జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్



నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామ అభివృద్ధి కోసం నీవు ఎన్ని నిధులు తెచ్చావో..నీ ఎమ్మెల్యే ఎన్ని ఇచ్చాడొ.. మీ కెసిఆర్ ఎన్ని నిధులు ఇచ్చాడో గ్రామ ప్రజల సమక్షంలో తేల్చుకుందాం దమ్ముంటే చర్చకు రావాలి జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ సవాల్ విసిరారు. గురువారం ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికార పార్టీ అభ్యర్థిని సర్పంచిని చేస్తే అధిక నిధులు తెచ్చి ఆదర్శంగా అభివృద్ధి చేస్తానంటే ప్రజలు నమ్మిఏకగ్రీవ సర్పంచ్‌గా బీరం శ్రీలత రామకష్ణారెడ్డిని గెలిపించారన్నారు. గెలిచినప్పటి నుంచి గ్రామంలో ఉండకుండా సొంత పనుల కోసమే పట్టణంలో ఉంటున్నావు తప్ప ఏరోజైన గ్రామ అభివద్ధి కోసం పని చేశావ అని ప్రశ్నించారు.గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో తప్ప మీ ఎమ్మెల్యే గాని సీఎం కేసీఆర్‌గానీ చిల్లి ఇవ్వలేదని ఆయన దుయ్యబెట్టారు.గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను బినామీ బిల్లులతో నిధులు స్వాహా చేయాలని చూస్తే ఉప సర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసిన విషయం మరిచారా అని ప్రశ్నించారు. అధికారం అడ్డుపెట్టుకొని మీరు చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలను ప్రజలకు తెలియజేస్తామని జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పరకాల అధ్యక్షులు ఎంపిటీసీ బీరం రజనీకర్ రెడ్డి,పాక్స్ వైస్ చైర్మన్ జనగాం ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు చిదిరాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షులుకందికొండ రఘుపతి,సీనియర్ వార్డు సభ్యులు ఓరుగంటి కర్ణాకర్ రెడ్డి,కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షులు పోరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి బుచ్చిరెడ్డి మండల యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి తదితరులు.

ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడిగా కుమార్

నవతెలంగాణ-కమలాపూర్

ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షునిగా బొంకూరి కుమార్ ను నియమించినట్లు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూర్ వెంకట్ తెలిపారు. గురువారం భీంపల్లి గ్రామానికి చెందిన బొంకూరి కుమార్ ను రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నియమించారు. ఈ సందర్భంగా బొంకురి కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించినందుకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. నా నియామకానికి సహకరించిన కమలాపూర్ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్ , హనుమకొండ జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు సతీష్ కు కతజ్ఞతలు తెలిపారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన ఉండాలి

ప్రస్తుత యువత తస్మాత్ జాగ్రత్త

వయసుతో సంబంధం లేకుండా గుండెలు ఆగిపోతున్నాయి

నేడు వరల్డ్ హార్ట్ డే సందర్భంగా

ప్రముఖ గుండె వైద్య నిపుణులు రామక శ్రీనివాస్, డాక్టర్ వేమూరి ఎస్ మూర్తి (యుఎస్ఏ)

నవతెలంగాణ-హన్మకొండ



యువత తస్మాత్ జాగ్రత్త... ఒకప్పుడు 50 ఏళ్ల పైబడిన వారికి గుండెపోటు వచ్చేది కానీ ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా యుక్త వయసు వారికి కూడా గుండెపోటు వచ్చి స్పాట్లోనే మరణిస్తున్నారు. తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నారు. దానికి కారణం ఇప్పుడు వాడుతున్న నూనెలు ఉప్పులు కూల్‌డ్రింక్స్, బేకరీఫుడ్స్, చికెన్, మటన్ బిర్యానీలు రాత్రులంతా ఫోన్లతో గడపడం లేటు నైటు పడుకోవడం పగలంతా కూడా ఎక్కువ పడుకోవడం ఒళ్ళుకు శ్రమ చెప్పకపోవడం వాకింగ్ జాగింగ్ చేయకపోవడం వల్ల దురదష్టవశాత్తు వయసుతో సంబంధం లేకుండా యువత గుండెపోటుతో క్షణాల్లో కళ్ళముందే మరణిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుండెను కాపాడుకోవడం ఎలా ?గుండెపోటు కు కార్డియాక్ అరెస్ట్ కు తేడా ఏమిటి సిపిఆర్ ఎలా చేయాలి అనే తదితర విషయాల గురించి వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు రామక శ్రీనివాస్ తో నవ తెలంగాణతో ముచ్చటించారు...

నేను గత 23 ఏళ్లుగా గుండె డాక్టర్ గా పనిచేస్తున్నాను ఒకప్పుడు 50 ఏళ్ల పైబడిన వారికి మాత్రమే గుండెపోటు వచ్చేది కానీ ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా యుక్త వయసు వారు కూడా గుండెపోటుతో కాకుండా కార్డియాక్ అరెస్టుతో క్షణాల్లో కుప్పకూలుతున్నారు. ప్రధానంగా యువత ఆహార నియమాలు పాటించకపోవడం, అధిక బరువు, ఆల్కహాల్, పొగాకు వాడడం ఇలాంటి అనేక దురలవాట్ల వల్ల కార్డియాక్ అరెస్టుకు గురవుతున్నారు. గుండెపోటు, కార్డియాక్ అరెస్టు నుండి రక్షించడానికి ఒకేఒక్క ఆయుధం సిపిఆర్ నేను 2009 నుండి సిపిఆర్‌పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాను. కానీ వేరే దేశాల్లో ప్రభుత్వం 13ఏళ్ల పైబడిన వారి అందరికీ కచ్చితంగా సిపిఆర్ పై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ మన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఆర్‌పై ఏలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. పాఠశాల స్థాయి నుండి సిపిఆర్‌పై ప్రత్యేక పాఠ్యాంశంపెట్టి అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను...

సడెన్ కార్డియాక్ అరెస్ట్ ?

సడెన్ కార్డియాక్ అరెస్ట్ ఆకస్మికంగా గుండె ఆగిపోవడం ప్రాణహానికి దారితీసే ఒక అత్యవసర వైద్య స్థితి ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వంద నుంచి వేలాది మంది దాకా సడెన్ కార్డియాక్ అరెస్టు వలన వైద్య సహాయం లేని ప్రదేశాలు అనగా ఆసుపత్రి వెలుపలి ప్రదేశాల్లో మరణిస్తున్నారు.

సడెన్ కార్డియాక్ అరెస్ట్ అంటే ఏమిటి?

సడెన్ కార్డియాక్ అరెస్ట్ అంటే గుండెలోని విద్యుత్తు కార్య వాహక వ్యవస్థ వైఫల్యం చెందడం ఒక వ్యక్తి అకస్మాత్తుగా కుప్పకూలడం శ్వాస తీసుకోకపోవడం నాడి లేకపోవడం లక్షణాలతో పాటు కార్డియాక్ అరెస్టు కావడానికి ముందు చాతి నొప్పి, తలతిప్పడం,దడ,శ్వాస తీసుకోవడం ఇబ్బంది లక్షణాలు కనిపిస్తాయి

గుండెపోటు అంటే ఏమిటి?

గుండెకు సరఫరా చేసే రక్తనాళాల్లో అంతరాయం వలన గుండెపోటు రావచ్చు గుండె కండరానికి రక్త సరిపడా ఆగిపోవడం గుండె ఖండారం తొందరగా చచ్చుబడిపోవడం గుండెపోటు సడన్‌కార్డియాక్ అరెస్టుకు మరణానికి దారి తీయవచ్చు సకాలంలో ప్రత్యక్ష సాక్షి సిపిఆర్ చేయడం ద్వారా ఆవ్యక్తి ప్రాణాలను , మెదడును కాపాడవచ్చు...ఏ వ్యక్తి అయినా సడెన్ కార్డియాక్ అరెస్టుకు గురైనప్పుడు ఏ ప్రత్యక్ష సాక్షి అయిన కుటుంబ సభ్యులైన ఆ వ్యక్తి దగ్గర చూసిన ఏ వ్యక్తి అయినా కింది సూచనలు పాటిస్తే అతని ప్రాణాన్ని రక్షించే సహాయం అందించవచ్చు... సడెన్ కార్డియాక్ అరెస్టు జరిగిందని త్వరగా గుర్తించాలి వారు నివసించే దేశంలో ఉన్న అత్యవసర వైద్య వ్యవస్థను ఫోన్ ద్వారా అప్రమత్తం చేసి వైద్య సహాయం అడగాలి అమెరికాలో 911 లేక భారతదేశంలో 108కి ఫోన్ చేయాలి తక్షణమే సమర్ధవంతమైన ఛాతి మరదన మొదలుపెట్టాలి. సడన్ కార్డియాక్ అరెస్టుకు గురైన బాధితున్ని ఒకగట్టి ఉపరితలంపై పడుకోబెట్టాలి అతి బలంగా అతివేగంగా ఛాతిమధ్యలో చేతులతో చాతి మరదలు చేయాలి నిమిషానికి 100 నుండి 120 మార్లు వేగంతో చాతి మీద మర్దన చేయాలి..

చేతులతో సిపిఆర్ ఎలా సాయపడుతుంది ?

ప్రాణాన్ని కాపాడడానికి శరీరానికి ముఖ్యంగా మెదడుకు అవసరమయ్యే రక్తాన్ని అందించడానికి సమర్ధవంతమైన చేతులతో సిపిఆర్ తప్పక సహాయపడుతుంది తద్వారా మెదడు దెబ్బతిన్న ప్రాంతాన్ని తగ్గించవచ్చు చాలామంది యుక్త వయసు వారిలో కానీ పెద్దవారిలో కానీ ఇది జరిగినప్పుడు కొద్ది నిమిషాల వరకు సిపిఆర్ చేస్తే చాలామంది ప్రాణాలు కాపాడవచ్చు. ఇప్పటికైనా ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.